
నేడు సర్వసభ్య సమావేశం కొనసాగేనా?

నవతెలంగాణ-చండూర్

నేడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సాధారణ సర్వసభ్య సమావేశం కొనసాగేనా అని అనుమానం వ్యక్తం అవుతుంది. సమావేశం కొనసాగటానికి సరిపడా కోరం లేక సమావేశం వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. మండలంలో మొత్తం 11 ఎంపీటీసీలకుగాను పుల్లెంలా స్థానంలో ఎంపీటీసీ మందడి నరసింహారెడ్డి ఇటీవల మృతి చెందారు. ఎన్నిక జరగాల్సి ఉంది. మిగతా 10 మందిలో 9 మంది ఎంపిటిసిలు, ఎంపీపీ పల్లె కళ్యాణిపై అసంతృప్తిగా ఉన్నారు. ఎంపిటిసిలు గత వారం రోజులుగా ఆమెపై అవిశ్వాస తీర్మానం ఇవ్వటానికి ఆర్డీఓ కార్యాలయం చుట్టూ తిరిగి వేసారిపోయారు. అధికారులు సహకరించక పోవటంతో ఆగ్రహంగా వున్న వారు రేపటి సమావేశానికి హాజరై సహకరిస్తారా లేక సమావేశాన్ని బహిష్కరిస్తారో అని సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.



నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శనివారం 15 జులై 2023

మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

నవతెలంగాణ - భువనగిరి

వేతనాలు పెంచాలని మధ్యాహ్న భోజన కార్మికులు పట్టణకేంద్రంలో చేపట్టిన సమ్మెలో భాగంగా శుక్రవారం అంబేద్కర్ విగ్రం వద్ద నిరసన తెలిపి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్ , నాయకులు సామల శోభన్ బాబు, సామల భాస్కర్, ఎడ్ల నరేష్ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిన్న కృష్ణ, ముంతాజ్ బేగం, వసంత, సామల పద్మ, లక్ష్మీ అనసూర్య, కృష్ణ, నిర్మల, పుష్ప సునీత పర్వీన్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా సాగుతున్న 'జగదీశన్న కప్' క్రీడా పోటీలు

- తండ్రిని మైమరిపించేలా వేమన్‌రెడ్డి సుడిగాలి పర్యటన
- 18 న క్రీడలు ఆడిన ప్రతి ఒక్కరికీ బహుమతులు , విజేతలకు కప్‌లు పంపిణీ
- నియోజకవర్గంలో 18 రోజుల పాటు క్రీడా పండుగ

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట నియోజకవర్గంలో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి సొంత నిధులతో నియోజకవర్గవ్యాప్తంగా నిర్వహిస్తున్న "జగదీశన్న కప్" క్రీడా పోటీలలో గ్రామీణ,పట్టణ యువతీ యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి నుండి పెద్దఎత్తున స్పందన లభిస్తుంది. యువతలో కొరవడిన క్రీడాస్ఫూర్తి ని తిరిగి నింపడానికి మంత్రి నియోజకవర్గ వ్యాప్తంగా





తలపెట్టిన జగదీషన్న కప్ క్రీడా సంబురాలు కొన్ని రోజుల నుంచి అట్టహాసంగా పండుగ వాతావరణం లో కొనసాగుతున్నాయి. ప్రధానంగా గ్రామం,వార్డు, మండల,పట్టణ, నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 17 వరకు 18 రోజులపాటు జరగనున్న క్రీడా పోటీలలో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబాడీ, ఖోఖో, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, రన్నింగ్, కుర్చీలాట, టెన్నీకాయిట్,తాడు ఆట, సంప్రదాయ కోలాటం ఆటల పోటీలను మంత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గ్రామాలలో పూర్తి చేసుకున్న కబడ్డీ, కో.కో, వాలీబాల్ , క్రికెట్ వంటి క్రీడల్లో యువతీ, యువకులు సత్తా చాటారు.ఇప్పటికే గ్రామ స్థాయిలో క్రీడలు పూర్తి అవగా,ప్రస్తుతం పట్టణంలోని 48 వార్డులలో పోటాపోటీగా క్రీడలు సాగాయి. యువతతో పోటీపడి మహిళలు సైతం క్రీడామైదానంలో దిగి పలు క్రీడల్లో సత్తా చాటుతున్నారు.కాగా అది నుండి మంత్రి జగదీశ్‌రెడ్డి తనయుడు వేమన్‌రెడ్డి స్వయంగా గ్రామాల్లో, పట్టణంలోని వార్డు వార్డుకు తిరుగుతూ క్రీడలను పర్యవేక్షిస్తున్నారు.అక్కడక్కడ యువత, మహిళలతో కలిసి క్రికెట్, చెస్ ,వాలీబాల్, కోలాటం వంటి పోటీలలో పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ వచ్చారు.కొన్ని రోజులుగా నియోజకవర్గంగా తిరుగుతూ వేమన్‌రెడ్డి క్రీడా పోటీలను పర్యవేక్షిస్తు ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఇది గాక అక్కడక్కడ తాను కూడా క్రీడల్లో పాల్గొంటూ క్రీడాకారులను ఉత్సాహపరుస్తున్నారు.క్రీడా ప్రాంగణాల వద్ద వృద్ధులు, మహిళలను, యువతీ యువకులను ఆప్యాయంగా పలకరించిన వారి బాగోగులను అడిగి తెలుసుకుని తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకుంటున్నారు. ఎక్కడకు వెళ్లిన ఆయా ప్రాంతలలో క్రీడాకారులు, ప్రజలు ఆయన కు పూలమాలలు, శాలువాలు,బొకేలతో స్వాగతం పలుకుతూ బ్రహ్మ రథం పడుతున్నారు.దీంతో గత కొన్ని రోజులుగా క్రీడా పోటీల నిర్వహణతో గ్రామాలతో పాటు పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది.గ్రామ స్థాయిలో ప్రతిభ చూపిన వారిని మండల స్థాయికి,మండల స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను నియోజకవర్గ, జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా తమకోసం క్రీడలను క్రీడలను నిర్వహణకు శ్రీకారం చుట్టిన జగదీశ్ రెడ్డి కి నియోజకవర్గ యువత, మహిళలు ధన్యవాదాలు తెలుపుతున్నారు. నియోజకవర్గంలో క్రీడల నిర్వహణ ద్వారా ప్రజలలో స్నేహభావం ఏర్పడటం తో పాటు, శారీరక మానసిక ఉల్లాసము లభిస్తుందని యువతీ యువకులు తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా రోజువారి చేసే పనిలో ఏకాగ్రత లభించి, చేసే పనిలో విజయం చేకూరుతుందని పేర్కొంటున్నారు.ఈ సందర్భంగా వేమన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత, మహిళలలో కొరవడిన క్రీడా స్ఫూర్తిని తిరిగి నింపడానికి తన తండ్రి జగదీశ్‌రెడ్డి శ్రీకారం చుట్టిన క్రీడాపోటీలకు పెద్దఎత్తున స్పందన లభిస్తుందన్నారు.యువతతో పోటీపడి మహిళలు కూడా క్రీడలలో పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు.క్రీడలు ప్రజల్లో



సమైక్యతా భావాన్ని పెంచుతాయన్నారు. క్రీడల ద్వారా జీవితంలో గెలవాలనే తపన, ఏదైనా సాధించగలం అనేనమ్మకం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వేమన్‌రెడ్డి అన్నారు.కాగా ఈ నెల 18 వ తేదీన మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడలు ఆడిన ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయనున్నారు. అదేవిధంగా విజేతలకు 'జగదీశన్న కప్' లను ఇవ్వనున్నారు.

జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో జీపీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకుని గ్రామ పంచాయతీలను శుభ్రం చేస్తున్నారని, ప్రజల ఆరోగ్యం కాపాడుతుంటే ప్రభుత్వం మాత్రం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలివ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని చెప్పారు. కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం జేఏసీ ప్రతినిధులతో వెంటనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి తక్షణమే గ్రామపంచాయతీ



కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గౌతమ్‌రెడ్డి, మండల నాయకులు జటంగి సైదులు, కుర్ర శివనాయక్, హనుమంతు, సర్వయ్య, రంగా రాంబాబు, కోటి, రామాంజనేయులు, పార్య ముని, నాగ, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

బాలింతలు, గర్భిణులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం మండలంలోని బండసోమారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభలో ఆమె మాట్లాడుతూ బాలింతలు, గర్భిణుల ఆరోగ్యం కోసమే శుక్రవారం సభలు నిర్వహిస్తున్నామన్నారు. తల్లీబిడ్డల సంక్షేమానికి తీసుకోవాల్సిన అన్ని రకాల జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆకు కూరలు, పప్పు దినుసులు, పోషకాహారం ఎక్కువగా తీసుకోవాలని, ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం కూడా క్షేమంగా ఉంటుందని తెలిపారు. సాధారణ ప్రసవాల వల్ల పూర్తి ఆరోగ్యంతో ఉండవచ్చన్నారు. పుట్టిన శిశువుకు ముర్రుపాలు ఇచ్చేందుకు వీలు కలుగుతుందన్నారు. మంచి ఆహారపు అలవాట్లను తెలుసుకొని పాటించాలని, వ్యాయామాలు, నడక



పాటించాలన్నారు. ఐరన్, కాల్షియం టాబ్లెట్లు వేసుకోవడం వల్ల బిడ్డకు రక్తహీనత రాకుండా కాపాడబడుతుందన్నారు. గర్భిణులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, కేసీఆర్ కిట్లను వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యమంలో గ్రామ సర్పంచ్ పద్మ, వార్డు సభ్యులు, సీడీపీఓ స్వరాజ్యం, సూపర్‌వైజర్లు వైదేహి, ఊర్మిళ, అంగన్వాడీ టీచర్, తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ పై రేవంత్ ది దుష్ప్రచారం

- రేవంత్, కోమటిరెడ్డిలకు వ్యవసాయం రాదు
- శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి అమాస, పున్నం అంటే ఏందో తెలవదు.. కాలేజీ నుంచి నేరుగా గోడలపై.. నేమ్ ప్లేట్లపై రాతలు.. మోటార్ సైకిల్‌ల వెనకాల నెంబర్లు రాయడం తప్ప ఆయనకు మరొకటి రాదని, రేవంత్ ది వ్యవసాయ వృత్తి కాదని, ఉచిత విద్యుత్ పథకం వెనుక అవినీతి ఉందంటూ రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం నల్లగొండలోని ఆయన గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కరరావుతో కలిసి ఆయన మాట్లాడారు. కరెంటు కొనుగోళ్లు జరిగేది ఎన్‌ఎల్‌డీసీ నుండేనని, అలాంటప్పుడు అవినీతి జరిగిందనడం అవివేకమన్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణలో ఉచిత విద్యుత్తుపై అసత్య ప్రచారం మానుకోవాలని తెలిపారు. బషీర్ బాగ్ కాల్పులకు కేసీఆర్ కారణం అనడం రేవంత్ అవగాహన రాహిత్యమని, అసలు అప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నాడని నిలదీశారు. ఆ సమయంలో విద్యుత్ చార్జీలు పెంచుతామన్న చంద్రబాబునాయుడిని కేసీఆర్ వ్యతిరేకించారని, ఆ విషయం అందరికి తెలుసని గుర్తు చేశారు. ఇపుడు రేవంత్ దానిపై దుష్ప్రచారం చేస్తున్నాడని, రేవంత్ ఆరోపణలను ఎవ్వరు నమ్మరని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎప్పుడు రైతులకు వ్యతిరేకమేనని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వంలో తొమ్మిదేళ్లలో తెలంగాణలో ఎక్కడైనా ఎకరం పంట ఎండిందా.. సబ్ స్టేషన్‌లల్లో ధర్నాలు జరిగాయా అంటూ రేవంత్‌ను ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు తొమ్మిదేళ్లలో ఎప్పుడైనా ఎండిన పైర్లతో అసెంబ్లీకి వచ్చారా అని, కరెంటు నిరంతరాయంగా వస్తున్నందునే అసెంబ్లీలో ఎవరూ మాట్లాడలేదన్నారు. రేవంత్‌రెడ్డికి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వ్యవసాయం అంటే తెలియదన్నారు. ఆవారా నంబర్ వన్ రేవంత్, మతిస్థిమితం లేని వెంకట్‌రెడ్డి వ్యవసాయం పేరుతో బావుల దగ్గరికి పోయేది సురా పానకం కోసమేనని ఆరోపించారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు కేంద్రం అడ్డుపడుతున్నదని, అవసరమైన అనుమతులు ఇవ్వడం లేదని, బీహెచ్‌ఈఎల్ ద్వారానే యాదాద్రి పవర్ ప్లాంట్ కడుతు ఆ సంస్థను సీఎం కేసీఆర్ బతికించారని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి (డిండి) ఎత్తిపోతలకు కేంద్రం పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వస్తే వ్యవసాయం సర్వ నాశనం అవుతుందని, తెలంగాణ ఆగమాగం అవుతుందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనమివ్వాలి

- మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు

నవతెలంగాణ - భువనగిరి

మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వంగూరి రాములు మాట్లాడుతూ కార్మికులు నిత్యం ప్రమాదాలకు గురౌతున్నారన్నారు.నల్లగొండ జిల్లాలో మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికురాలు పుష్పలతకు ఏడు నెలలుగా జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. ఆమె కుటుంబానికి రూ.25 లక్షల ప్రమాద బీమా ఇవ్వాలన్నారు. చిన్న పిల్లల చదువు బాధ్యత ప్రభుత్వమే చూడాలని



డిమాండ్ చేశారు.కార్మికులకు 8 గంటల పని అమలు చేయాలని , జీవో 60 లేదా 11వ పీఆర్‌సీ ప్రకారం కార్మికులకు వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, ఉపాధ్యక్షులు కుమారస్వామి, నాయకులు ఉగిబాలరాజు ,ఎస్ జంగయ్య ఎం.ప్రసాద్, సంపత్ ,కూమార్,ఎస్ జంగయ్య, ఎం.సురేష్, ప్రశాంత్, కొండల్, సంతోష్ కూమర్, .శ్రీనివాస్, యాదగిరి,మహేష్ ,ఉపేందర్ . ప్రదీప్ పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఈనెల 20 నుండి చేపట్టే నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ పాటిల్‌హేమంత కేశవ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని ఆస్పత్రులు, పాఠశాలలు అలాగే కళాశాలలో 19 ఏండ్లలోపు పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలని సూచించారు. నులిపురుగుల నివారణ కార్యక్రమం సంవత్సరంలో రెండు విడతల్లో చేపట్టడం జరుగుతుందని, ఈ పథకం 2016 నుండి అమలు లోకి వచ్చిందని తెలిపారు.ముఖ్యానంగా జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో తప్పక అమలు చేయాలని సూచించారు..అనంతరం నిలిపురుగుల నివారణ స్టికర్‌ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డా. హర్షవర్ధన్, డిప్యూటీ డీఎంహెచ్వో డా.నిరంజన్‌రెడ్డి,డీఐఓ డాక్టర్ వెంకటరమణ, పీఓ డాక్టర్ సాహితీ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జారిందా... అంతే సంగతులు

- ఎలాంటి జాగ్రత్త ప్రమాణాలు పాటించకుండా పనులు
- ప్రాణాలతో చెలగాటమాడుతున్న గుత్తేదారులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ డ్యామ్ 20 కోట్ల రూపాయలతో చేపడుతున్న నాగార్జునసాగర్ డ్యామ్ స్పిల్ వే పనులు గత నాలుగు నేలలుగా కొనసాగుతున్నాయి. వర్ష కాలం కావడం వరదలు వచ్చే అవకాశం ఉన్నందున వివిధ బ్లాకులో ఏర్పడ్డ గుంతలను గుత్తేదారులు కార్మికులతో ఎలాంటి భద్రత ప్రమాణాలను పాటించకుండా తాళ్లపై కట్టెలు పేర్చి నిచ్చెన మాదిరిగా తయారు చేసి వాటిపై కార్మికులు క్రింది భాగం నుండి పై ఎత్తు వరకు కూర్చొని సిమెంట్, కాంక్రీట్ కలిపిన మిశ్రమాన్ని పై వరకు తీసుకెళ్లి గుంతలను పూడ్చుతున్నారు. కొందరు కార్మికులైతే స్పిల్ వే రాడ్ల సహాయంతో వాటిపై నిలబడి తాళ్ల సాయంతో పైకి క్రిందికి వెళ్తున్నారు. ప్రమాదకర పనులలో కనీస భద్రత లేకుండా కార్మికులతో గుత్తేదారులు పనులు చేయించుకోవడం విశేషం. కాలు జారిన, తాడు తెగిన ఇకా అంతే సంగతి.

భద్రత చర్యలు చేపడుతున్నాం : ఎస్‌ఈ ధర్మ నాయక్

స్పిల్ వే పనులలో కార్మికులకు భద్రత చర్యలు చేపడుతున్నాం. స్పిల్ వే పనులలో కార్మికులకు ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు భద్రత ప్రమాణాలను పాటిస్తున్నామని సంబంధించిన గుత్తేదారుడు పర్యవేక్షణ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

నూతన ఆర్థిక విధానాలను వ్యతిరేకించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వీరారెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రధాని నరేంద్ర మోడీ నూతన ఆర్థిక విధానాలను వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గుడిపాటి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సీపీఐ(ఎం) నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ పార్లమెంటు వ్యవస్థలో వివాదస్పదమైన బిల్లులు ప్రవేశపెట్టి ప్రజలను గందరగోళపరిచి దేశ ఐక్యతకు వివాదం కల్పిస్తున్నాడని పేర్కొన్నారు. సివిల్ కోర్టు చట్టాన్ని ఉపయోగించి హిందువుల, ముస్లిముల మధ్య మత ఘర్షణలను సృష్టించడానికి కుటీల ప్రయత్నాలు చేస్తున్నారన్నారని తెలిపారు. దేశంలో ధరల పెరుగుదలను అదుపు చేయకుండా కార్పొరేట్ సంస్థలకు ఎల్ఐసీ, బ్యాంకులు, ఓడరేవులు, ప్రయాణ రంగాలను అమ్మేస్తూ దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నారని చెప్పారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దుచేసి ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. దేశంలో ఎన్నికల సమయంలో వాగ్దానంలో రెండు కోట్ల ఉద్యోగాలు, 15 లక్షల రూపాయలు ఇస్తానన్న వాగ్దానాన్ని



విస్మరించి మరోసారి మోసం చేసినాడన్నారు. అచ్చం మేడిన్ ఇండియా వంటి ముద్దు పేర్లు పెట్టి భారత దేశంలో ఉన్న కార్మిక వర్గంపై రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాడన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు అంతర్జాతీయంగా ధరలు తగ్గిన దేశ ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు. ఉన్నత విద్యా రంగాన్ని యూనివర్సిటీలకు నిధులు ఇవ్వకుండా రాష్ట్రాలపై భారాలు వేస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చడం, ప్రతిపక్ష పార్టీలను చీల్చి వారిలో లుకలుకలు తీసుకొచ్చి రాజకీయం చేస్తున్నాడని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ తరగతులలో జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్‌గౌడ్, టౌన్ కార్యదర్శి ఒంటపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, కేతేపల్లి కార్యదర్శి లూర్దు మారయ్య, శాలిగౌరారం కార్యదర్శి చలకాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బిక్షపతిగౌడ్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్ తండ్రి బిక్షపతిగౌడ్ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి బిక్షపతి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మణ్‌గౌడ్‌ను పరామర్శించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనవెంట సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎమ్‌డి.బాబాషరీఫ్, సీపీఐ(ఎం) నాయకులు ఉష్కాగుల రమేశ్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.



నిరసన దీక్షను జయప్రదం చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జూలై 17న నిర్వహించే నిరసన దీక్షలో జిల్లాలోని అన్ని సొసైటీల గురుకుల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరమాళ్ల వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని జిల్లా కేంద్రాలలో, అన్ని రకాల సొసైటీలలోని గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం, ఈ నిరసన దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి గురుకుల ఉపాధ్యాయులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

'దళిత బంధు'లో మాలలకు సముచిత స్థానం కల్పించాలి

నల్లగొండ కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో మొదటి విడత మాలలకు అన్యాయం జరిగిందని, రెండవ విడతలో మాలలకు న్యాయం చేయాలని మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఏవో మోతిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు మాట్లాడుతూ హైకోర్టు సూచించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులచే నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి మాలలకు సముచిత స్థానం కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు తల్లమల్ల యాదగిరి, బెల్లం బాలశివరాజు, చలిచీమల యాదయ్య, మేడిపల్లి లక్ష్మణ్, రెడ్డిమల్ల వెంకటేష్, మెరుగుమల్ల బిక్షం, శ్రవణ్, సైదులు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

- గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వెన్నంటే ఎర్రజెండా
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నల్లగొండలో..

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వారిని పెర్మనెంట్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె 9వ రోజు కొనసాగింది. ఈ సమ్మె ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. గతంలో అనేక పోరాటాల ఫలితంగా రూ.8,500 వేతనం నిర్ణయించింద గుర్తుచేశారు. దీంతోపాటు మల్టీపర్పస్ వర్కర్ విధానమనే పద్ధతిని తీసుకొచ్చి అనేకమంది కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. తక్షణమే మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి కార్మికులను కేటగిరీల వారీగా గుర్తించి అర్హత కలిగిన బిల్ కలెక్టర్, కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పోటీ కార్మికులను తీసుకువచ్చి పనిచేపిస్తూ కార్మికుల మధ్యన చిచ్చు పెట్టవద్దని, ఇలాంటి వాటిని సహించేది లేదని హెచ్చరించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎర్రజెండా వారి వెన్నంటి ఉంటుందని, ప్రభుత్వం వెంటనే జేఏసీ నాయకులను చర్చలకు పిలిపించి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించి గ్రామాలలో సీజనల్ వ్యాధుల బారి నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నలపరాజు సైదులు, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కాశీమల్ల రాములు, పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా ప్రచార కార్యదర్శి ఇరిగి ఎల్లేష్, మండల నాయకులు బక్కతోళ్ళ రేణుక, పోలే నాగమణి, పొట్టపంగి సైదులు, వడ్డేపల్లి యాదయ్య, దున్న అనిల్‌కుమార్, బోగరి సైదులు, వాణి, సమీనా, నిర్మల సైదమ్మ, సుధాకర్, భాస్కర్, నరసింహ, భద్రయ్య పాండు, రాంబాబు తదితరులు ఎ

దేవరకొండ : న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు 9 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మె పై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు నమ్మె శుక్రవారం 9వ రోజు జరిగిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారుాల్గొన్నారు.



కనగల్లులో..

నల్లగొండ కలెక్టరేట్ : గ్రామపంచాయతీలలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కనగల్లు ఎంపీడీవో కార్యాలయం ముందు 9వ రోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగింది. గ్రామపంచాయతీ కార్మికులు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కానుగు లింగస్వామి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ కనగల్లు అధ్యక్షులు పిన్నపురెడ్డి శేఖర్‌రెడ్డి, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా విజయ్, కొంగల నరసింహ, దాసరి వనమ్మ, సూరవరం బిక్షం, తలారి జానకి రాములు, వాకిటి యాదగిరి, శివ,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

చండూరు : న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న సమ్మె ఉద్యమంపై రాష్ట్ర ప్రభుత్వం



మిర్యాలగూడలో..

నిర్లక్ష్యం వీడాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకుంది. చండూరులో నిర్వహించిన సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూసీ మొగుదాలా వెంకటేశం, సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బరిగల వెంకటేశ్, మండల అధ్యక్షులు దోటి వెంకన్న, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల శివకుమార్, నాయకులు రఫీ, గ్రామపంచాయతీ కార్మికులు, నాంపల్లి శంకర్, సైదులు, నేరెళ్ల శంకర్, బరిగల దాస్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మిర్యాలగూడ మండలంలో పంచాయతీ కార్మికులు అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్సీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్



చండూరులో..

చేస్తూ చేపట్టిన నెరవేదిక సమ్మె శుక్రవారం ఎనిమిదవ రోజుకు చేరుకుంది. పంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పక్షాన సంఘీభావం తెలిపి ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు



నార్కట్‌పల్లిలో..

కొంపెల్లి సైదులు, ఉంద్ర భాగ్యమ్మ లింగారెడ్డి, చింత దేవమ్మ, సర్పంచ్‌లు చంద్రశేఖర్, నూకల శంకర్, మల్లేష్, జీడికల్లు, యాదగిరిరెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి గూడెం ఉప సర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక రంగానికి అధిక ప్రాధాన్యత

- రాష్ట్ర ఇండస్ట్రీస్ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్

నవతెలంగాణ-చిట్యాల



పారిశ్రామిక రంగానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ఇండస్ట్రీస్ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ శివారులోని రైల్వేశాఖ అనుమతితో ఎంపీఎల్ గ్రూప్ ఏర్పాటు చేసిన లాజిస్టిక్స్ హబ్ ప్రయివేట్ లిమిటెడ్‌ను గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ రామకృష్ణ, ఎంపీఎల్ గ్రూప్ ఛైర్మెన్ రాంనిరంజన్ అగర్వాల్, ఎంపీఎల్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్‌కుమార్, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్ మేనేజర్ బీ. నాగ్యలతో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జయేష్ రంజన్ మాట్లాడుతూ లాజిస్టిక్ హబ్ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, ఆహార ధాన్యాలు, నిర్మాణ రంగానికి అవసరమైన సిమెంట్, ఇనుము ఎగుమతులు, దిగుమతులు సులభతరం కానున్నాయన్నారు. దీంతో రవాణా ఖర్చులు తగ్గి ఈ ప్రాంతంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతారని చెప్పారు. పారిశ్రామిక రంగంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రాష్ట్రంలో మొదటిసారిగ చిట్యాలలో లాజిస్టిక్స్ హబ్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా తెలంగాణతో పాటుగా దేశంలోని 14రాష్ట్రలకు, ఆరు దేశాలకు వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు చేయనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో లాజిస్టిక్స్ హబ్ విస్తరణకు రైల్వేశాఖ సహకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎల్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

గుత్తా పొద్దు తిరుగుడు పువ్వు

- ఉచిత విద్యుత్‌పై చర్చకు నేను సిద్ధం
- ఎంపీ కోమటిరెడ్డివెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి పొద్దు తిరుగుడు పువ్వు అని, ఊసరవెల్లి తరహాలో ఆయన లాగా నేను రంగులు మారనని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫీస్ ఎదుట విలేకరులతో ఆయన మాట్లాడారు. తన దెబ్బకు లాక్ బుక్కులను మాయం చేశారని ఆరోపించారు. ఆ బుక్‌లను ప్రగతి భవనకు తరలించారని తెలిపారు. తెలంగాణలో ఫ్రీ పవర్ మంటలు జరుగుతున్నాయని తెలిపారు. ఉచిత విద్యుత్ చర్చకు నేను సిద్ధమే మీరు సిద్ధంగా ఉన్నారా అంటూ కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నల్లగొండ, సిరిసిల్ల జిల్లాలో ఏ ఒక్క సబ్ స్టేషన్‌కైనా కేటీఆర్ రాగలడా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో 11 గంటలు మించి ఉచితంగా విద్యుత్ ఇస్తున్నట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని పేర్కొన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లబోతు భాస్కర్‌రావుది జానారెడ్డి బ్యాగులను మోసిన చరిత్ర అన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికీ ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-నకిరేకల్



రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుమ్మరి సంఘం, రజక కులస్తులు, యునైటెడ్ పాస్టర్స్ క్రైస్తవుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిరేకల్ పట్టణంలో రజకులకు రూ.25 లక్షలతో కమ్యూనిటీ హాల్, మోడ్రన్ దోబీ ఘాట్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాన చేస్తానన్నారు. కుమ్మరి కులస్తులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం కేతేపల్లి మండలంలోని క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ కేతేపల్లి మండల అధ్యక్షులు జీవ ప్రకాశం బల్లెం ఆధ్వర్యంలో చిరుమర్తికి వినతి పత్రం అందజేశారు. గ్రామాల్లో ఉన్న క్రైస్తవులకు సమాధుల తోట లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమాధుల తోటకు స్థలం కేటాయించాలని క్రిస్టియన్ భవన నిర్మాణం, డెడ్ బాడీ ఫ్రిజర్ బాక్స్, బరియల్ వాహనము ఇప్పించాలనీ, అలాగే నూతన చర్చి నిర్మాణాల కోసం చర్చి రిపేర్ల కొరకు,ప్రహరీ గోడల కొరకు, బోరు బావుల కొరకు ,అధికారులతో మాట్లాడి అనుమతిప్పించాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి కృషి చేస్తానన్నారు.

డైలీవైజ్ జీతం ఇవ్వాలని వినతి



నవతెలంగాణ-హాలియా


గిరిజన హాస్టల్‌లో పనిచేస్తున్న వర్కర్‌లందరికీ డైలీవైజ్ జీతం ఇవ్వాలని శుక్రవారం హాలియా గిరిజన కాలేజ్ హాస్టల్‌కు తనిఖీకి వచ్చిన ఏటీడబ్ల్యూ రమేష్‌కి వర్కర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో పనిచేస్తున్న హాస్టల్ వర్కర్లు డైలీవైజ్ జీతం ఇవ్వాలని, కలెక్టర్ సర్క్యులర్ అమలు చేయాలన్నారు. జిల్లాలో పనిచేస్తున్న పార్ట్ టైం వర్కర్ అందరికీ డైలీ వేజ్ వర్కర్లతో సమానంగా జీతం చెల్లించమని డిటిడబ్ల్యుకి సర్క్యులర్ ఇచ్చినట్టు తెలిపారు. కాని హాస్టల్ వార్డెన్లు ఎవరు కూడా ఇట్టి నిబంధనను పాటించకుండా పార్ట్ టైం జీతమే ఇస్తున్నారని తెలిపారు. కలెక్టర్ సర్క్యులర్‌ని ఆధారంగా చేసుకొని వర్కర్ల అందరికీ డైలీ జీతం వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన కాలేజ్ హాస్టల్ వర్కర్లు జావిద్, కృష్ణవేణి, మనమ్మ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ



సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జీపీ కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె 9వ రోజులో భాగంగా శుక్రవారం మర్రిగూడ గ్రామపంచాయతీ యూనియన్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు తమ డిమాండ్లను తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వట్టిపల్లి హనుమంతు, పోలేపల్లి రాములు, మంజుల, అబ్రాబాద్ సునీత, నక్క నరసింహ, మైలారం నరసింహ,బిక్షమయ్య ఏపూరి ముత్తయ్య, ఐటపాక పద్మసుజాత, లచ్చయ్య, ఈశ్వరమ్మ, ఎడ్ల రమణ, ఎడ్ల నరసింహ, లక్ష్మయ్య తదితరులు, పాల్గొన్నారు.



దామరచర్ల : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా దామరచర్ల మండలంలోని గ్రామ పంచాయితీ కార్మికులు శుక్రవారం ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ భైరం దయానంద్, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శ్రీరాములు, కార్యదర్శి కార్యదర్శి ఏ.సైదులు, ఎస్కే జైలు, నాగులు, జోలమ్మ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్య పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర

- విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ, ప్రభుత్వ విద్య పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 20 నుండి 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా సైకిల్, జీపుజాతాలు నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి తెలిపారు. ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా సమావేశం శుక్రవారం దొడ్డి కొమరయ్య భవనంలో జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతున్నామని చెప్పి పేపర్ ప్రకటనలు ఇచ్చి విద్యార్థులను అర్ధాకలతో చంపుతుందని ఆరోపించారు. తక్షణమే మెస్ చార్జీల అమలు జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత విద్యా సంవత్సరం మెస్ చార్జీలు ఇప్పటికీ విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం పూటకు 20 నుండి 30 గురుకులాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పి విద్యార్థులను గొర్లమందలాగా హాస్టల్లో చేర్చుకొని చాలీచాలని ఇరుకు గదులలో కాలం వెళ్లదీస్తున్న పరిస్థితి గురుకులంలో దాపరించిందని విమర్శించారు. తక్షణమే గురుకులాలకు సొంతవానాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్, డిగ్రీ, పీజీ చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల 5,100 కోట్ల రూపాయల స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలనిపేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చినా కేజీ టు పీజీ ఉచిత విద్యను అమలు చేయాలని ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల చివరి వారం సైకిల్ యాత్ర నకిరేకల్‌లో ప్రారంభించి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 27 మండలాలు, 5 మున్సిపాలిటీల్లో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, కస్తూర్బ పాఠశాలలో సమస్యలను అధ్యయనం చేస్తూ యాత్ర సాగుతుందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ నిర్వహించే యాత్రకు మేధావులు, విద్యావంతులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి కోర్ర సైదానాయక్, బుడిగ వేంకటేష్, రవిచందర్, జగదీశ్, జగన్, వీరన్న, సంపత్, చందు, నవదీప్, దినేష్, నరేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-డిండి



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శుక్రవారం డిండి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, గెరమోని శ్రీనివాసులు, ఎం.ఎ.కలిమ్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, పోలం ఈశ్వరయ్య, బల్మూల తిరుపతయ్య, తండు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం ఊరు-మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమంలో భాగంగా డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో రూ.20 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పేర్వాల జంగారెడ్డి, బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పేట రాదా వెంకటయ్య, వైస్ ఎంపీపీ గోరేటి పుల్లమ్మ, వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-చండూరు

నేడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు, సమావేశానికి ఎంపీపీ పల్లె కళ్యాణి అధ్యక్షతన జరనట్లు ఎంపీడీవో యాకూబ్‌నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి సకాలంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

పేదరికాన్ని జయించాలంటే చదువే మార్గం

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లయ్య

నవతెలంగాణ-నకిరేకల్

పేదరికాన్ని జయించాలంటే విద్యా ఒక్కటే మార్గమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య సూచించారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేతేపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన రేవని రామరాజు తండ్రి సత్తయ్యకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో రామరాజు కంటి చూపు కోల్పోవడం వల్ల పిల్లల చదువుల కోసం



ఆర్థిక సహాయం అందించామన్నారు. ప్రభుత్వాలు పేద విద్యార్థులకోసం విద్యావ్యవస్థను బలపేతం చేస్తున్నామని ప్రగల్బాలు పలుకుతున్నా సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమవుతోందని విమర్శించారు. ఎన్నిఒడుదుడుకులు ఎదురైనా ప్రతి విద్యార్థి కూడా గొప్పగా చదువుకుని ఉన్నత శిఖరాలకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొప్పని యాదగిరి, పాలెం వార్డు మెంబర్ నాగరాజు, డాక్టర్ రామగిరి వెంకటేశ్వర్లు, కదిరె శ్రావణ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల సైదులు, యూత్ నాయకులు ఆవుల వేణు, నాగబాబు, కందికంటి సైదులు ఉన్నారు.

హరిత నల్లగొండగా మార్చాలి

- మున్సిపల్ కమిషనర్ రమణాచారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రతి ఒక్కరూ హరితహారానికి ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటి నల్లగొండ పట్టణాన్ని హరిత నల్లగొండగా మార్చాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హరిత శుక్రవారం, వార్డ్‌వాచ్‌లో భాగంగా ఆయన వార్డు కౌన్సిలర్



ఖయూమ్ బెగ్‌తో కలిసి పట్టణంలోని 31వ వార్డ్ శ్రీనగర్ కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని, కొత్త డ్రెయిన్ నిర్మించాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వార్డ్ వాచ్ కార్యక్రమం అనంతరం నల్లగొండ పట్టణంలోని వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చేపడుతున్న అభివృద్ధి పనులన్నీ నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, ఏఈ దిలీప్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు నాగరాజు, ప్రదీప్ శ్రీనివాస్, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
శనివారం 15 జులై 2023

నూతన రాజకీయశకానికి నాంది పలకాలి

అనంతగిరి :కోదాడ నియోజకవర్గంలో తరతరాలుగా కుటుంబ రాజకీయాలు, అవినీతి రాజకీయాలను రూపుమాపడానికి నూతన రాజకీయ శకానికి నాంది పలకాలని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు.శుక్రవారం అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో మన ఊరుకు మన వాడకు మన గడపకు అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గొండ్రియాల కొత్తగూడెం గ్రామాలలో గడపగడపకు తిరిగారు.ఈ కార్యక్రమంలో దేశినేని రాజశేఖర్‌నాయుడు,తోట కమలాకర్,కత్తిమాల వెంకన్న,కొమేరలింగయ్య,మోహన్,ఆంగోత్ కిషన్‌నాయక్,మొక్క రమేష్, అప్పారావు, శ్రీనివాస్ యాదవ్,చింతకుంట సతీష్, జగ్గని బాబురావు,ముత్యాలరావు, బాపనయ్య, బుచ్చి రాములు, తిరపయ్య రవి,కోటి,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మోడల్‌స్కూల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

ఆత్మకూర్ఎస్ ప్రెస్‌క్లబ్ సహకారంతో సూర్యాపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ డీఎల్ఎస్ఏ ఈనెల 15 న ఉదయం 11 గంటలకు ఆత్మకూర్ యస్ మోడల్ స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించనున్నట్లు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు భూపతి రాములు శుక్రవారం ఒక ప్రకటనో పేర్కొన్నారు.జిల్లా జడ్జీలు, జ్యూడిషియల్ అధికారులు,బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు,జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, సీనియర్ న్యాయవాదులు ఈ కార్యక్రమానికి హాజరై పలు న్యాయ సంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు.

ప్రజా ఉద్యమాలకు సూర్యాపేట పెట్టింది పేరు

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజా ఉద్యమాలకు సూర్యాపేట పెట్టింది పేరు అని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.ప్రతి ఉద్యమం వెనుక వ్యాపార వర్గాలు కీలక పాత్ర వహించాయని ఆయన ప్రశంశించారు.నాటి నైజాం పాలనకు వ్యతిరేకంగా ఈ గడ్డ మీద నుండే పోరాటం ప్రారంభమైందన్నారు.శుక్రవారం జిల్లాకేంద్రంలో ఆర్యవైశ్య ప్రముఖులతో ఇష్టాగోష్టిగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.వ్యాపారంతో పాటు సమాజసేవలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్న వర్తక వ్యాపార వర్గాలు నాటి తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం మొదలు,నిన్నటి వేరు తెలంగాణా ఉద్యమాలకు ఊపిరి ఊదారని ఆయన గుర్తుచేశారు.నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం మొదలైంది సూర్యాపేటలోనేనని అది కూడా వర్తక,వ్యాపార వాణిజ్య వర్గాల ప్రోత్సాహకంతోనేని తెలిపారు. ఆ తర్వాత జరిగిన 1969 తెలంగాణా తోలి దశ ఉద్యమం మొదలు,1972 లో జరిగిన జై ఆంధ్రా ఉద్యమానికి వ్యతిరేకంగా ఉద్యమాలు మొదలైంది కుడా చైతన్యానానికి మారు పేరుగా నిలిచిన సూర్యపేట నుండే అని ఆయన



అన్నారు. ఆ తరువాత క్రమంలో 1998 ప్రాంతంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకై తెలంగాణా జనసభ పేరుతో వేరు తెలంగాణా ఉద్యమానికి ఊపిరి లూదిన నేల కుడా సూర్యాపేటే అని ఆయన చెప్పారు. అటువంటి గడ్డ మీద నుండే బహు బందాలను దూరం చేసుకొని బొమ్మగాని ధర్మభిక్షం, ఆస్తి పాస్తులను వదులు కొని భీమిరెడ్డి ,నర్సింహారెడ్డి నిజాయితీకి ప్రతిబింబంగా నిలిచిన ఉప్పలమల్సూర్ సూర్యాపేట బిడ్డలు కావడం మనం గర్వ పడే అంశమన్నారు.అటువంటి మహనీయుల స్పూర్తి వర్తమానానికి అందించాల్సిన గురుతర బాధ్యత మనందరి మీద ఉందన్నారు.ఎక్కడ కూడా ఆర్యవైశ్యులు వ్యాపారానికే పరిమితం కాలేదని, వారి ప్రోత్సహంతోటే ఉద్యమాలు సాగాయని ఆయన గుర్తుచేశారు. మొన్నటికి మొన్న జిల్లాకేంద్రంలో బాలభవన్ ఏర్పడిందంటే అది ముమ్మాటికి వనమా వెంకట్రామయ్య గొప్పతనమేనని ఆయన కొనియాడారు.అటువంటి వారిని స్మరించుకునేందుకే ఈనెల 16 న జిల్లా కేంద్రంలో సేవాంకిత సభను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వనమా వెంకట్రామయ్య, గుండా వెంకటప్పయ్యలను స్మరించు కోవడంతో పాటు గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించిన కేసీ గుప్తా విగ్రహం రోడ్ల విస్తరణతో పక్కకు పోయినందున అదే రోజు పునరుద్దరణ ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మీలా మహాదేవ్,మోరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, తోటశ్యామ్, బండారు రాజా, రాచర్ల కమలాకర్,మీలా వంశీ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ లలితా ఆనంద్,గుండా శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వం ఓబీసీ జనగణన చేపట్టాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాదరూరల్

కేంద్ర ప్రభుత్వం ఓబీసీ జన గణన చేపట్టాలి అని శాసనసభ్యులు మల్లయ్యయాదవ్ అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈనెల 27,28వ తేదీల్లో నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమ వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. జాతీయ జనగణనలో బీసీ కుల గణన చేపట్టాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గండిచెర్వు వెంకన్నగౌడ్, మండలఅధ్యక్షులు తొగరు రమేష్, కౌన్సిలర్ కట్టబోయిన శ్రీనివాస్‌యాదవ్,ఎంపీటీసీ సైదులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురగాని రాంబాబుగౌడ్, మర్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ ఉపేందర్‌గౌడ్, నాయకులు తొగరు రమేష్, పెరుగు సురేష్ యాదవ్, బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదగోని నరేందర్‌గౌడ్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నేరటి మల్లేష్‌యాదవ్, బీసీ నాయకులు వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు డిమాండ్ చేశారు.సూర్యాపేట మండలపరిధిలోని ఇమాంపేట గురుకుల పాఠశాలలో ఆ సంఘం ఆధ్వర్యంలో గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఈనెల 17 న జిల్లాకేంద్రాలలో నిరసన దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ఆగస్టు 5న హైదరాబాదులో మహాధర్నా కరపత్రాన్ని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ఇమాంపేట కాలేజీ శుక్రవారం ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అన్ని సొసైటీలో ఏకరూప పరిపాలన అమలు చేయాలని, TSREIS, MJPTBCWREIS విద్యాసంస్థలలో బోధన సమయాన్ని, ఇతర సొసైటీలో మాదిరిగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30. గంటల వరకు ఉండే విధంగా మార్చాలన్నారు.అన్ని గురుకులాల్లో బదిలీలు పదోన్నతుల కౌన్సిలింగ్ షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలన్నారు.అన్ని సొసైటీలలో నెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలని కోరారు.గురుకుల ఉపాధ్యాయులపై పనిభారం, మానసిక ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు.



అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-పాలకవీడు

మండలంలోని బొత్తల పాలెం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మాణం చేపట్టిన కభరస్థాన్ అభివృద్ధి కార్యక్రమానికి, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. మండలంలోని పురాతన గుండ్లపాడు దర్గా మసీదులో ఉర్సు ఉత్సవంలో గంధం అర్పించారు.నూతనంగా ఏర్పడిన పాలకవీడు మండల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు.నాలుగేండ్లుగా గ్రామాల్లో చేసిన అభివృద్ధి కండ్ల ఎదుట ఉందని స్పష్టం చేశారు. సీసీరోడ్లు, డ్రయినేజీలు, రైతువేదికలు, శ్మశానవాటికలు, క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు మొదలగు మౌలికవసతుల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భోగాల వీరారెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు మలమంటి దర్గారావు, భూక్య రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అందెలక్ష్మీనారాయణ, వైస్ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, రామినేని వెంకయ్య, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



వక్ఫ్ ఆస్తులజోలికొస్తే ఊరుకోం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ముస్లిం వక్ఫ్ ఆస్తులు జోలికి వస్తే సహించేది లేదని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ తెలియజేసింది.పట్టణ కేంద్రంలో జాయింట్ యాక్షన్ కమిటీ శుక్రవారం సమావేశం అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు.అధికారంలో ఉన్నామని ఎమ్మెల్యే సైదిరెడ్డి ముస్లిం వక్ఫ్‌ఆస్తుల్లో జోక్యం చేసుకోవడాన్ని ఖండించారు.తప్పుడు పత్రాలు సృష్టించి ఆస్తులను కొల్లగొట్టడానికి ప్రయత్నిస్తున్న ఉస్మానియా మసీద్ కాంప్లెక్స్‌లోనే ఐదవ దుకాణం కిరాయిదారురాలు దామెర్ల భూలక్ష్మిపై క్రిమినల్ కేసు నమోదు చేసి షాపును స్వాధీనం చేసుకొని నోటిఫికేషన్ ద్వారా అర్హులకు కేటాయించాలని కోరారు.ఈ మేరకు తీర్మానాన్ని వక్ఫ్‌బోర్డుకు పంపినట్టు తెలిపారు.నిబంధనలు తెలియకుండా ఎమ్మెల్యే లెటర్ ఇవ్వడం సరికాదన్నారు.

సీఎంసహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన మాడుగుల వెంకటయ్యకు రూ.34 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును గ్రామసర్పంచ్ షేక్ సలీమా రంజన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శీలం ఆదెమ్మ, దేవాలయ చైర్మెన్ గండు సైదులు,ఎస్.కె అలీ,గూడెపు నాగలింగం, జి.మిన్నయ్య, తాళ్ల వెంకటేష్, కుశాల్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను విస్మరించిన కేసీఆర్

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-తుంగతుర్తి

ఉద్యమకారులను సీఎం కేసీఆర్ పూర్తిగా విస్మరించారని,రాష్ట్రంలో మాదిగలకు తగిన గుర్తింపు లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మెన్ మందుల సామేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు.కరీంనగర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించిన నిరాహార దీక్షలకు కేవలం ఎమ్మార్పీఎస్ మాత్రమే అతనికి సంఘీభావం తెలిపిందన్నారు. మాదిగలను మోసం చేస్తున్నది కేసీఆరేనన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందున్న ఎంతోమంది మాదిగ బిడ్డలు అమరులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర సాధనలో ఎమ్మార్పీఎస్ ప్రముఖ పాత్ర పోషించిందని గుర్తు చేశారు.ఆత్మగౌరవం లేకనే బీఆర్ఎస్ నుంచి మందులసామేల్ పార్టీకి రాజీనామా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.మాదిగ బిడ్డలంతా సామేల్‌కు అండదండగా ఉంటారని హామీ ఇచ్చారు. తుంగతుర్తిలో సుమారు 2000 మంది సహా ఉద్యమకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



ఉమ్మడి జిల్లా ఎంఎస్పీ నాయకులు కందుకూరి సోమన్న, ఎమ్మెస్ ఆఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొజ్జ సైదులు,సీనియర్ ఉద్యమకారులు ఓరుగంటి సత్యనారాయణ, మల్లారెడ్డి, పాశం యాదవ్‌రెడ్డి, పానుగంటి నర్సింహారెడ్డి, పూసపెల్లి భిక్షం, హేమానాయక్, కళాకారులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.



గృహలక్ష్మీ పథకాన్ని గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

గృహలక్ష్మీ పథకం గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కె.యాకుబ్ అన్నారు.మండలకేంద్రంలోని. ఎమ్మెస్ భవనంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం దోసపాటి భిక్షం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటిదాకా పాలక ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ప్రచారం చేసి రూ.3లక్షలకే పరిమితం చేయకుండా ఒక్కో ఇంటికి రూ.6 లక్షలివ్వాలని కోరారు.ఇప్పటిదాకా ఈ ప్రభుత్వం చెప్పిన మాటలు నీటి మాటలుగానే నిలిచిపోయాయన్నారు.దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఇవ్వలేదన్నారు. కొత్త పెన్షన్ ఇవ్వడం లేదని,మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ ఏమైందని ప్రశ్నించారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించ లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,బి.శ్రీనివాస్, బోయిళ్ల అర్జున్, దోసపాటి భిక్షం, మోత్కూరు వెంకటేశ్వర్లు, నందిపాటి నాగయ్య, నాగిరెడ్డి పాల్గొన్నారు.



అర్హులందరికీ 'డబుల్' ఇండ్లు ఇస్తాం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-మోతె

ఎవరి పట్ల వివక్ష లేదని, అర్హులందరికీ డబుల్‌బెడ్రూం ఇండ్లు ఇస్తామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శనివారం 300 మంది లబ్దిదారులు ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోగా 60 మందికి ఎమ్మెల్యే ఇండ్ల పట్టాలిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే స్థలంలో ప్లాట్లు ఉన్నాయని, వాటిని పంచి గృహలక్ష్మీ పథకంలో భాగంగా పేదవారికి ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పగడాల విద్యావతి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు శీలం సైదులు,తహసీల్దార్ యాదగిరి , ఎంపీడీఓ వెంకటాచారి, నాయకులు ముత్తయ్య, నకిరేకంటి మల్లయ్య, ఇండ్ల వెంకటేశ్వర్లు, సర్పంచుల ఫోరం మండలధ్యక్షులు పొనుగోటి నర్సింహారావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కాంపాటి వెంకన్న,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బానోతుదేవ్లా, పి.నగేష్ పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

నవతెలంగాణ-నూతనకల్

మండలంలోని వివిధ గ్రామాలలో ఈవీఎంల ద్వారా ఓటు వినియోగంపై రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు శుక్రవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ జమీరోద్దీన్ మాట్లాడుతూ వీవీప్యాట్‌ల సహాయంతో ఓటర్లు తాము ఎవరికి ఓటు వేసేదే పారదర్శకంగా తెలుస్తుందన్నారు.యంత్రాల పనితీరుపై అపోహలు ఉండవద్దన్నారు.మాక్ పోలింగ్ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ సుప్రజ,సీనియర్ సహాయకులు రామచంద్రయ్య, మూరగుండ్ల సైదులు,సైదులు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదబీమా చెక్కు అందజేత

నవతెలంగాణ-మద్దిరాల

ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మరణించిన రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బెడద సతీష్ కుటుంబానికి పోస్టల్ సూపరెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్ రూ.10 లక్షల ప్రమాదబీమా చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీసులలో టాటా ,బజాజ్ ప్రమాద బీమా మంచి లాభదాయకమైన స్కీమ్స్అని అన్నారు. ఒక వ్యక్తి పోస్టాఫీసులో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా అందించే టాటా వారి యాక్సడెంటల్ ఇన్సూరెన్స్ పాలసీని రూ.399 కట్టి తీసుకుంటే బీమా తీసుకున్నవారు అనుకోకుండా ప్రమాదం కు గురై మరణించిన నామిని అయిన కుటుంబసభ్యులకు వెంటనే బీమా అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర గౌని సురేష్, ఐపీబీ చీఫ్ మేనేజర్ భాస్కర్‌నాయక్, ఐపీపీబీ సీనియర్ మేనేజర్ బి.కల్యాణ్, పోస్టల్ సిబ్బంది, మెయిల్ over-seeశే అంజనేయులు,రెడ్డిగూడెం గ్రామపోస్టుమాస్టర్ పులిగౌతమ్ పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు సహకారంతో జెడ్పీ నిధుల నుండి మంజూరైన రూ.7 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణపనులకు జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొర్రపిడిత. సైదులు, మత్స్యశాఖ చైర్మెన్ పంగ. నాగరాజు, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మిడతపల్లి శ్రీను, మండల యూత్ ఉపాధ్యక్షుడు ఫత్తేపురం వెంకటేశ్వర్లు, వార్డుసభ్యులు పున్నయ్య,గ్రామస్తులు గుమ్మడపు నాగేశ్వరరావు, కారసాని మట్టారెడ్డి, యోగానందం, రాపోలు మహేష్,పాతకోటి సోమయ్య, వినోద్, కోటనాగయ్య,రాంబాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా లాకునాయక్ 42వ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని టీబీగూడెంలో ఫేపుల్ హోప్ చర్చ్‌లో పాస్టర్ ధరావత్ లాకునాయక్ 42 వ పుట్టినరోజు,25 సంవత్సరాల సేవా పరిచర్యకుగాను సిల్వర్‌జూబ్లీవేడుకను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.తన పుట్టినరోజు కానుకగా లాకునాయక్ 120 మంది దైవజనులకు రేడియోలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో బిషప్ సాల్మాన్‌రాజు, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ దుర్గంప్రభాకర్,జాన్‌మార్క్, గబ్రీయేల్, రూబెన్, గుగులోత్ బాలాజీనాయక్, డేవిడ్, జలగం జేమ్స్, పంది మార్క్,ధరావత్‌శ్యాంసన్‌నాయక్, శామ్యూల్, గాజుల రమేశ్, 120 మంది పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ ముందు జీపీ కార్మికుల ధర్నా

నవతెలంగాణ-కోదాదరూరల్

మండలపరిధిలోని గుడిబండ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్మికులు తమ స్థానాలలో వేరే వ్యక్తులను పెట్టి పనిచేయిస్తున్నారని ఆరోపిస్తూ శుక్రవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ కార్యదర్శి ఫాతిమా గ్రామపంచాయతీ కార్మికుల స్థానంలో వేరే వ్యక్తులను పెట్టి పని చేయిస్తుండగా విషయం తెలుసుకున్న మండల,గ్రామ పంచాయతీ కార్మికులు గుడిబండ గ్రామానికి వెళ్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకున్నామన్నారు. పనిచేస్తున్న ప్రయివేట్ కార్మికులకు దండాలు పెడుతూ మా పొట్ట కొట్టొద్దని అభ్యర్థించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి కార్మికులను పర్మనెంట్ చేయాలని తమసమస్యలు పరిష్కరించాలని కోరారు.అనంతరం ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య, మండల అధ్యక్షులు ముత్తయ్య, నాయకులు కరీం,కొండలు, రామారావు, నరేష్, చందు,శ్రీను, బాబు, నాగరాజు, లాజరు, సైదులు, పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు.ఇంతవరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా నేడు తెలంగాణ ప్రభుత్వంలో గ్రామాలు అభివృది పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, వైసీపీ రామస్వామి శ్రీనివాస నాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



వెంకటరత్నం సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-అనంతగిరి

అనంతగిరి మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటరత్నం గ్రామానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్అన్నారు.శుక్రవారం మండలకేంద్రానికి చెందిన మాజీ సర్పంచి కొత్తపల్లి వెంకటరత్నం మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసాయంతో మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వెనపల్లి వెంకటయ్య,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్,విశ్వేశ్వరరావు,మట్టపల్లి సైదులుగౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు చార్లెస్,మాజీ సర్పంచ్ వీరయ్య,నాయకులు వెంకయ్య,పల్లపు శీను,నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

దాతృత్వాన్ని చాటిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలో శుక్రవారం మాజీ ఎంపీపీ,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్ తిరుమలగిరి ప్రాథమిక పాఠశాల, హైస్కూల్‌లో పేద విద్యార్థులకు తన సొంత ఖర్చుతో 100 మందికి ఉచిత బస్‌పాసులు పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య, విలేజీ బస్సు ఆఫీసర్ అనంతుల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత



నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

మండలంలోని రాళ్లజనగాం గ్రామానికి చెందిన తెల్జిరి బాలయ్యకు సీఎంసహాయనిధి నుండి మంజూరైన రూ.లక్షా25వేల చెక్కును ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి శుక్రవారం తన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రాళ్లజనగాం సర్పంచ్ తెల్జిరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
శనివారం 15 జులై 2023

ఐటీఐలో దరఖాసులకు ఆహ్వానం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

జిల్లాలోని ప్రభుత్వ ప్రయివేటు పారిశ్రామిక శిక్షణా సంస్థల్లో 2023-24 రెండవ విడత ప్రవేశానికి గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆలేరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బి. హరికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. యువతీ యువకులు https://iti.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా ఒరిజినల్ సర్టిఫికెట్లు ఎస్ పదోతరగతి, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్లు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మొదలైనవి ఆన్లైన్‌లో అప్లోడ్ చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం 9866843920 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.


రోడ్లపైనే మురుగునీరు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పాలన అస్తవ్యస్తంగా తయారైందని ప్రజల ఆరోపిస్తున్నారు. కొన్ని నెలల తరబడిగా మురుగునీరు రోడ్లపై ప్రవహించి దుర్గంధం వెదజల్లుతున్నా పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయి అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రస్తుత వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం పొంచి ఉన్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజల ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలో ఏడో అవార్డులో ఆరుట్ల బిక్షపతి ఇంటిముందు మురుగునీరు కొన్ని నెలలుగా రోడ్లమీదనే ప్రవహిస్తోంది. ఈ మురుగు నీటిలో పందులు సైరవిహారం చేసి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి పలుమార్లు పరిసర ప్రాంత ప్రజలు పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని సమీప ప్రజల ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు వెంట నడిచే ప్రజలు ముక్కు మూసుకొని గత్యంతరం లేక మురుగు నీళ్లలో నడవాల్సిన దుస్థితి నెలకొంది. సమీప గృహ నివాస ప్రజలు నిత్యం ఈ మురుగునీరు నుంచి వచ్చే ఈగలు దోమలు పందులతో ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రం నుంచి సర్వేల్‌కు పోయే రోడ్డులో కస్తూరిబా గురుకుల పాఠశాలకు వెళ్లే రోడ్డు సమీపంలో ఒక ఇంటి యజమానికి చెందిన మురుగు నీరు రోడ్డుపై చేరి పెద్ద గుంతగా ఏర్పడింది. ఈ రోడ్డు వెంట వచ్చి పోయే ప్రజలు వాహనదారులు మురుగు నీళ్ల నుంచి వెళ్లక తప్పని పరిస్థితి నెలకొంది. ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తహసీల్దార్ కార్యాలయం సమీపంలో నీటి సరఫరా పైపులైను పాడవ్వడంతో మరమ్మతు కోసం గుంత తీసి నాలుగు నెలలు కావస్తున్నది. ప్రమాదకరంగా ఉన్నా మరమ్మతులు చేయడం లేదని సమీప ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీకి అతి సమీపంలో భగత్ సింగ్ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాల ముందు ఉన్న పైకప్పు లేకుండా ప్రమాదకరంగా ఉన్నా గ్రామపంచాయతీ అధికారులకు కనిపించడం లేదు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పట్టించుకోని అధికారులు



ఉచితంగా బైకులివ్వాలి

నవతెలంగాణ -వలిగొండ రూరల్



భవన నిర్మాణ కార్మికులందరికీ ఉచితంగా బైకులు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గోకారం గ్రామంలో జరిగిన ఆ సంఘం గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పనులు లేక పస్తులుండాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రజల ఇంటి నిర్మాణం కోసం ఇసుకను అనుమతించాలని, స్టీల్, సిమెంట్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా కట్ట బిక్షపతి, కార్యదర్శిగా ఐతరాజు శంకరయ్య, కోశాధికారిగా బొడ్డు యాదయ్య, ప్రచార కార్యదర్శిగా గ్యార సురేష్, సహాయ కార్యదర్శిగా కట్ట కుమార్, ఉపాధ్యక్షులుగా సిర్పంగి వెంకటేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి చేగురి నగేష్, మండల ఉపాధ్యక్షులు రాధారపు నర్సింహ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పట్ల పెరుగుతున్న విశ్వాసం

- మండల విద్యాశాఖ అధికారి జయకృష్ణ

నవతెలంగాణ- ఆలేరురూరల్



ప్రభుత్వ పాఠశాలల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులకు విశ్వాసం పెరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి జయకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని కొలనుపాక, ఉప్పు గడ్డవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. 42 మంది విద్యార్థులకు చెవ్వ కనకయ్య రూ.25 వేల విలువైన షూ,బ్యాగులు, టై ,ఐడీ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి ,మండల నోడల్ అధికారి రవీందర్ ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎర్ర లక్ష్మి ,పాఠశాల ఉపాధ్యాయులు సరళ, రాములు తదితరులు పాల్గొన్నారు.

మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివానంద్



నవతెలంగాణ -భువనగిరిరూరల్

కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కునూరు ఎంపీటీసీ పాశం శివానంద్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివానంద్ మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసేందుకు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

స్కూల్ స్వీపర్ల భిక్షాటన

నవతెలంగాణ- భువనగిరి రూరల్

తమకు వేతనాలు పెంచాలని స్కూల్ స్వీపర్లు స్థానిక జెడ్పీ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో భాగంగా శుక్రవారం బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ పెరిగిన ధరలకనుగుణంగా రూ.27 వేలు ఇవ్వాలని, పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షులు గాదె చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి వడ్డేమాను నరసింహ,ఉపాధ్యక్షులు బైరు జంగయ్య,సహాయకార్యదర్శి వెంకటేష్,కోశాధికారి తుమ్మకుంట రమేష్,కార్యవర్గ సభ్యులు బాలమని,తడక బిక్షపతి, మల్లెల స్వామి, బిక్షపతిపాల్గొన్నారు.



గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని ఎల్లగిరి గ్రామంలో బృందావన్ లాబోరేటరీస్ సీఎస్ఆర్ 30 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటుచేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కారం చేసేందుకు ఎంతో కృషిచేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బి.రామయ్య, సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ రిక్కల ఇందిరసత్తిరెడ్డి, ఉపసర్పంచ్ సాయిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డుసభ్యులు కొత్త యాదయ్య, రిక్కల బాలకృష్ణారెడ్డి, కందకట్ల యాదిరెడ్డి, సంతోష, సామ పద్మ, మారగోని పద్మ, మెట్టు నర్సిరెడ్డి, కందకట్ల పద్మారెడ్డి, కొత్త పర్వతాలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, సర్పంచ్‌లు గుర్రం కొండల్, బచ్చు రామకృష్ణ, కంపెనీ ప్రతినిధులు సైదిరెడ్డి, లోక్‌నాథ్ పాల్గొన్నారు.



ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందనోత్సవం

నవతెలంగాణ-చౌటుప్పల్

మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యాసంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అదే పాఠశాలలో 1978-79 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాలలో అభినందనోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్‌రావు, పూర్వ మండల విద్యాధికారి ఎంఎస్.కృష్ణమూర్తి, బడుగు శ్రీరాములు, కర్నాటి సత్యనారాయణ, కళ్లెం అంజిరెడ్డి, అంబటి ప్రమీల, చింతల కరుణాకర్‌రెడ్డి, గంగాపురం దశరథ, దొమ్మాటి యాదిరెడ్డి, రఘురాములు పాల్గొన్నారు.



లక్ష్మీకి ఘననివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండల కేంద్రంలో సాగిని లక్ష్మి వర్థంతి సందర్భంగా శుక్రవారం ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోకల తిరుపతమ్మ, కోకల నరసయ్య, కుమారులు సాగిన నాగరాజు, సాగిని రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌పోరెడ్డి శ్రీనివాస్, ఆ సభ్యులు ఏలగల కుమారస్వామి, ఏలగల స్వామి, వెలగల అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరి రాములు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 9వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని రంగాల కార్మికులకు ఉద్యోగులకు కార్మిక చట్టాలు కనీస వేతనాలు అమలవుతున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఎందుకు అమలు కావని, ప్రశ్నించారు. కరోనా సమయంలో కార్మికులు ప్రాణలకు తెగించి ముందు భాగాన నిలబడి పనిచేశారన్నారు. వెంటనే కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక జిల్లా జేఏసీ చైర్మన్ దాసరి పాండు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యా దర్శి మాయ కృష్ణ , నాయకులు కుమారు, మహేందర్, బాలయ్య, శంకర్, బుజ్జమ్మ, అనిత పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

యాదగిరిగుట్టరూరల్: గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా శుక్రవారం 9వ రోజు ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేక పోరాటాల ఫలితంగా ప్రభుత్వం 8500 వేతనం నిర్ణయించిందన్నారు. కానీ పెరిగిన ధరలతో కుటుంబ అవసరాలు కూడా తీరని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ వర్కర్స్ యూనియన్ నాయకులు రామ నర్సయ్య, నర్సింహ, బలరాజ్, శ్రీనివాస్, కిష్టయ్య ఎల్లయ్య, మల్లేష్, స్వామి, శంకరమ్మ, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని చేయాలని జేఏసీ జిల్లా చైర్మెన్ దాసరి పాండు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీడీఓ సరితకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ర్యకల శ్రీశైలం, మల్లేష్, సల్లూరీ కుమార్,లక్ష్మీకాంత్, చిన్నిదశరథ ,సాయిలు, బుచ్చు, అనురాధ, గడ్డం హరీష్ ,రాజేశ్వరి, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడపాటి మధుసూదన్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు,మల్లేశ్ సర్పంచ్ మహేష్ గౌడ్, ఎంపీటీసీ హేమంత్ రెడ్డి,శ్రీహరి,నాయకులు ఈశ్వర్, రాజేష్ , శ్రీకాంత పాల్గొన్నారు.



బీబీనగర్ : తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దీంతో పోలీసులు ధర్నా వద్దకు చేరుకొని కార్మికులను అడ్డు తొలగించారు. అనంతరం కార్మికులు ఎంపీడీవో శ్రీవాణికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, జీపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా వర్కర్ ఉపాధ్యక్షుడు గడ్డమీశ్వర్,మండల నాయకులు పాశం బాలయ్య, కార్యదర్శి సిల్వర్ రమేష్, బానోతు గోవిందు, తిక్క యాదగిరి, పోచయ్య, పొట్ట నరసింహ, పొట్ట రవిచంద్ర, భాను, తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: మండలకేంద్రంలో జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెకు శుక్రవారం కాంగ్రెస్ సంఘీ భావం తెలిపింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్ మందుగల బాలకృష్ణ,జక్కిడి చంద్రారెడ్డి,రాసమళ్ళ యాదయ్య,అక్బర్ అలీ,జింకల మారయ్య, విరమళ్ళ స్వామి,కురిమిద్దె గోపాల్,రతిపల్లి యాదయ్య,సుర్వి ముత్యాలు,రాచకొండ రమేష్,జక్కలి శ్రీశైలం,వనమోని వెంకట్,వార్డ్ మెంబర్ ముస్తఫా ఖాన్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూజిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు అన్నారు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో బాల శంకర్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు చాన్ పాషా లింగస్వామి బాబు ,నరసింహ స్వామి, ఉపేందర్ భీమయ్య శంకర్ జయమ్మ రాణి శేఖర్, శ్రీనువాస్, యాదయ్య ,రామ్ చంద్రం, శైలజ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 9వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్, కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య మద్దతు తెలిపారు. వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షులు రమేష్ ,కార్మికులు యాకోబు బాబు జాంగిర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : దీర్ఘకాలికంగా పేరుకుపోయిన తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సుపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం , కార్మికులు కందుల నరసింహ, జోగు కిషన్, ముత్యాల సాయిలు, గాదె ఏ ల్లయ్య, ఉప్పునూతల నరసింహ, జింక లింగయ్య, యాదమ్మ, మంచాల రేణుక, నల్ల సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారం 9వ రోజు కొనసాగింది. సమ్మెకు టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. ఈ సమ్మెలో సీపీఐ(ఎం), కాంగ్రెస్‌పార్టీ నాయకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుల వాదనలను వినాలి

- రాచకొండ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్



నవతెలంగాణ -రామన్నపేట

న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే ఇరు వర్గాల ఫిర్యాదులను స్వీకరించి వారి వాదనలను విని న్యాయబద్ధమైన పరిష్కారాన్ని సూచించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ స్థానిక పోలీసులకు సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. కొంతమంది ఫిర్యాదులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపిక, సహనంతో ఉంటూ పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం రాష్ట్రంలో 9 ఏండ్లుగా విజయవంతంగా అమల్లో ఉందన్నారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ అగ్రభాగాన నిలిచిందన్నారు. చట్టం ఎవరికి చుట్టం కాదని చట్టాన్ని చేతిలో తీసుకునే హక్కు ఎవరికీ లేదని, వివాదాలకు ప్రజలు దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ కు వస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని ఆయన సూచించారు. అదేవిధంగా చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఎం.రాజేష్ చంద్ర, ట్రైనీ ఐపీఎస్ శివం ఉపాధ్యాయ, చౌటుప్పల్ ఏసీపీ వై మొగులయ్య, రామన్నపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింత మోతిరామ్, ఎస్సై ఎం. లక్ష్మయ్య, వివిధ స్టేషన్ల సీఐలు, సర్కిల్ స్థాయి ఎస్సైలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌ఓసీని అందజేసిన ఎమ్మెల్యే చిరుమరి

నవతెలంగాణ -రామన్నపేట

రామన్నపేట పట్టణానికి చెందిన లవణం బాలరాజు అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతుండగా స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బాలరాజు చికిత్స నిమిత్తం అడ్వాన్స్ గా 2 లక్షల ఎల్‌ఓసిని కుటుంబ సభ్యులకు శుక్రవారం బాలరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎంపీటీసీలు గొరిగే నరసింహ, ఎండి.అమీర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి, జాడ సంతోష్, వార్డు సభ్యులు లవణం రాధిక, శివరాత్రి కుమార్, లవణం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలి

నవతెలంగాణ -భువనగిరి రూరల్



జిల్లాలో ఓటరు ముసాయిదా జాబితా రూపకల్పన పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రెండవ విడత ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేసే ముందు వచ్చిన దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివరిస్తూ జిల్లాలో ప్రత్యేక ఓటరు సవరణ 2023 కార్యక్రమంలో ఫారం 6,7,8 సంబంధించి 20,449 దరఖాస్తులు రావడం జరిగిందని, వాటిలో 14,863 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందని, 810 తిరస్కరించడం జరిగిందని, 4776 దరఖాస్తులు పెండింగ్‌లో వున్నాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, రెవిన్యూ డివిజన్ అధికారులు భూపాల్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యాంసుందర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహశీలుదార్ సురేష్ పాల్గొన్నారు.

తంగడపల్లి రోడ్డు నిర్మాణపనులు చేపట్టాలి

- టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణంలోని తంగడపల్లి- సంస్థాన్‌నారాయణపురం రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తిచేయాలని టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి డిమాండ్‌చేశారు. శుక్రవారం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి అసంపూర్తిగా ఉన్న తంగడపల్లి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి సంవత్సరం గడుస్తున్నా పనులు పూర్తికాకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాలకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణకేంద్రంలోని సర్వీసు రోడ్లను పూర్తిచేయాలని డిమాండ్‌చేశారు. పనులు పూర్తిచేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు బత్తుల శ్రీహరి, లగ్గోని వెంకటేశ్‌గౌడ్, కేతరాజు అచ్చయ్య, కడగంచి వెంకటేశం, రాచకొండ భార్గవ్, పాలమాకుల యాదయ్య, సప్పిడి లింగారెడ్డి, ఢిల్లీ చంద్రకళ, ఎమ్‌డి.అబ్బాస్ బేగం, మల్కాపురం నర్సింహ, ఎర్ర విక్రమ్, దొనకొండ కృష్ణ, ఊదరి నర్సింహ, ఎమ్‌డి.వసీమ్, శ్రీకాంత్, చరణ్ పాల్గొన్నారు.



పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

మండలంలోని పెద్ద కందుకూరుజెడ్పీహెచ్ఎస్ 1996-97 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం యాదగిరిగుట్టలోని శుభం గార్డెన్‌లో నిర్వహించారు. విద్యా ర్థులు 26 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై వచ్చి తమ పూర్వ అనుభవాలు పంచుకున్నారు. పూర్వ ఉపాధ్యా యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అచ్చ లక్ష్మీనారాయణ, మదర్ డెయిరీ అధ్యక్షుడు సిద్ధి లింగం , సీఐటీయూ జిల్లా నాయకులు గుండ్లపల్లి నగేష్, జాగిలాపురం శ్రీనివాస్ , సీసా స్వామి, బాలరాజు లక్ష్మణ్, సిద్దులు, జ్యోతి ,భవాని, నాగలక్ష్మి ,శ్రీలత, సంధ్యారాణి, పూలమ్మ రేణుక ,వరమ్మ ,వెంకటేష్ ,విక్రమ్ పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమపథకాలపై అవగాహన

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలో రాష్ట్రప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై,హరితహారం, సీజనల్ వ్యాధులపై శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము,లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమల్ల నాగలక్ష్మీ, పోతరాజు శిరీష,వంటెపాక ప్రియాంక పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని దూపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు శనివారం ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరళకుమారి, ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి విజయ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు జడ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: ఏకరూప దుస్తులతో విద్యార్థుల్లో సమానత్వం,ఐక్యత పెరుగుతుందని సర్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి అన్నారు. మండల పరిధిలోని పెంచికల్ దిన్న గ్రామం ప్రాథమిక పాఠ శాలలో విద్యా ర్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులతో పాటు వల్లంశెట్ల లూనా తండ్రి వెంకట్రామప్రసాద్ మామ నిమ్మగడ్డ రామ్మో హన్‌రావు జ్ఞాపకార్థం బూట్లను సర్పంచ్ సుంకరవాణి చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యల్లబోయిన లింగయ్య, అరిబండి రామ చంద్రయ్య, వల్లంశెట్ల లచ్చయ్య, ప్రాథమిక ప్రధానోపాధ్యాయుడు సిరికొండ అనిల్‌కుమార్, ఎస్ఎంసీ చైర్మెన్ ఎం.సావిత్రి, ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎన్.విజయకుమారి, గ్రామ పెద్దలు పెరుగు నాగరాజు, అలవాల శ్రీధర్, పెండెం హరిబాబు, ఊటుకూరి సైదులు, సిద్దపంగ రామకృష్ణ, ఉపాధ్యా యుడు డి వీర్యా, శ్యాంప్రసాద్, ఎం.వెంకన్న పాల్గొన్నారు.



నేరేడుచర్లలో...

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు.

దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ బీజేపీ దళిత మోర్చా, తిరుమలగిరి మండల అధ్యక్షులు పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య సమక్షంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు దంతాలపల్లి సోమయ్య,అరెకంటి అంజయ్య డాక్టర్ బీఆర్అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దీనదయాల్, మండల అధ్యక్షులు వేల్పుల బంగారురాజు, దండ శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, కొండసోమయ్య, సోమిరెడ్డి, మూల వీరన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దళితులను దగా చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరికు దళితులను అన్ని రకాలుగా మోసం చేస్తున్నారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు అన్నారు.రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు దళితమోర్చా మండల అధ్యక్షులు మరికంటి శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం అర్హులైన ప్రతి కుటుంబానికి దళితబంధు ఇవ్వాలని,దళితులందరికీ డబుల్ బెడ్రూం ఇవ్వాలని ,డప్పులు కొట్టే వారికి ,చెప్పులు కుట్టేవారికి ప్రతినెలా రూ.5 వేలివ్వాలని కోరుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కత్తుల నరేష్,మాజీ సర్పంచ్ అంబటి రమేష్,శ్రీహరి,మల్లేపాక లక్ష్మణ్,బొంకూరినవీన్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమపథకాలపై అవగాహన

నవతెలంగాణ-తుంగతురి

తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి అని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు తన కళాబృందంచే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి మాట్లాడారు.దేశంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో, తెలంగాణ రాష్ట్రం మున్నుంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులు గంట భిక్షపతి, వేముల శ్రవణ్, శంకర్, సాయి, పల్స నిర్మల, స్రవంతి, సిరిపంగి రాధ, ప్రియదర్శిని, ఇంద్రజ పాల్గొన్నారు.

మహిళా ప్రజాప్రతినిధులపై వివక్షతగదు

- త్వరలో అధిష్టానాన్ని సంప్రదిస్తాం

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గ పరిధిలోని మహిళా ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం దక్కడం లేదని,వారిపై వివక్ష చూపడం ఎమ్మెల్యేకు తగదని మహిళా ప్రజా ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నడిగూడెం ఎంపీపీ దళిత మహిళ యాతాకుల జ్యోతిలను బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమంలో గురువారం అవమానపరచడాన్ని ఖండిస్తున్నట్టు అనంతగిరి జెడ్పీటీసీ కొణతం ఉమా, చిలుకూరు జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష, చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి తెలిపారు.శుక్రవారం నడిగూడెం ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబులను పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.అనంతరం మాట్లాడుతూ... మొదట చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతిని, ఆ తరువాత మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష,మోతే ఎంపీపీ ముప్పాని ఆశ, నడిగూడెం జెడ్పీటీసీ బాణాల కవితలను అనేకసార్లు అవమానించారన్నారు.నియోజకవర్గంలో మహిళా ప్రజాప్రతినిధుల పట్ల వివక్ష చూపడం అలవాటుగా మారిందని ఆరోపించారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నిన్న జరిగిన ధర్నా కార్యక్రమంలో దళిత మహిళా ఎంపీపీ యాతాకుల జ్యోతి రెండు గంటలు ముందుగా హాజరైనప్పటికీ.. కార్యక్రమం వద్ద ఎవరూ లేకపోవడంతో ఎంపీపీ తన కార్యాలయానికి వెళ్లి వేచి ఉన్న సందర్భంలో... ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే ధర్నా జరిగే ప్రాంతానికి వచ్చి ఎంపీపీకి కనీస సమాచారం ఇవ్వకుండా...ఆహ్వానించకపోవడం, స్థానిక మహిళా ప్రజా ప్రతినిధికి అవమానంగా భావిస్తున్నా మన్నారు.ఇలాంటి సంఘటనలు కోదాడ నియోజకవర్గ పరిధిలోని అందరూ మహిళా ప్రజాప్రతినిధులకు



జరిగాయని, వీటిపై త్వరలో ముఖ్యమంత్రిని, మంత్రులను కలుస్తామని తెలిపారు.మున్సిపల్ పరిధిలో చైర్‌పర్సన్ కు, మండలాల పరిధిలో ఎంపీపీలకు, మండలాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా పరిషత్ సభ్యులకు, ఇలా గ్రామస్థాయిలో మహిళా సర్పంచులకు అడుగడుగున అవమానం జరుగుతుందన్నారు. విషయాన్ని సీఎంకేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు.వచ్చే ఎన్నికల్లో మహిళా ప్రజాప్రతినిధుల సత్తా చాటుతామని, మహిళా ప్రజాప్రతినిధులను, మహిళలను గౌరవించకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

పెన్‌పహాడ్: జీపీ కార్మికులసమ్మెకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోకల రాములు, కర్నాటి కిషన్, చెన్ను రమణారెడ్డి,మామిడి శీను, మధు, నునావత్ నరహరి, గుడిపూరిశ్రీను, వెంకటేష్, సతీష్, గ్రామపంచాయతీ మండల అధ్యక్షుడు రణపంగ వెంకన్న, నరసయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేదాకా సమ్మె విరమించవద్దని కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి కోట గోపి అన్నారు.నడిగూడెం మండలకేంద్రంలో జరుగు తున్న తొమ్మిదవ రోజు సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షులు చెమటనాగరాజు, షేక్‌సుభాని,కంభంపాటి మధు సూదన్, పుట్ట శ్రీకాంత్, తిరపయ్య, అనిల్,వెంకన్న, గుర్వయ్య, నాగభూషణం పాల్గొన్నారు.

ఆత్మకూర్ఎస్ :కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ త్వరలో పరిపాలన కొనసాగిస్తు న్నాడని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ఆరోపించారు. మండలకేంద్రంలో జీపీకార్మికుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ



మునగాలలో...

కార్యక్రమంలో సీహెచ్.గోపాల్‌రెడ్డి, నామ ప్రవీణ్, దొంతిరెడ్డి సైదిరెడ్డి,గుణగంటి మల్సూరు, దండా అరవింద్‌రెడ్డి ,దేవేందర్, స్వామినాయుడు, శ్రీనివాస్‌నాయుడు, బైరు మహేష్‌గౌడ్,బిచ్చానాయక్, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చివ్వెంల : మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి జీపీ కార్మికులు పూలమాలలేసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు సాగర్, రాంబాబు, శంకర్, రవి, రాణి, ఉప్పలయ్య, శ్రీను, రేణుక, భిక్షం, కృష్ణ, మోహన్, సురేష్, నాగ, మంగ్య తదితరులు పాల్గొన్నారు.

మునగాల: గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం ఆయన సమ్మె శిభిరాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, సీఐటీయూ మండల కన్వీనర్ బచ్చలకూరి స్వరాజ్యం, గ్రా మపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నాగార్జున, కార్మికు లు చంద్రశేఖర్, పరశురాం,బజారు, వెం కటయ్య, సైదమ్మ, నాగమ్మ,సాగర్, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు సీపీఐ(ఎం) నాయకులు మద్దతు తెలిపారు.అనంతరం ఎంపీడీఓ మామిడి జానకి రాములుకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్ర మంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు నాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్,సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్ మియా తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టి.అంజన్‌రెడ్డి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రంలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి ఎస్‌కె.యాకుబ్, కాంగ్రెస్ మండలనాయకులు సీతారాంరెడ్డి, పరమేశ్, సందీప్, చాంద్, కృష్ణప్రసాద్, బహుజన సమాజ్ పార్టీ మండలనాయకులు పిట్ట బాబు,జిలకర రామస్వామి, గోపి, రవి, యోహన్, రమేశ్,సైదులు, సీతమ్మ, నర్సింహారెడ్డి, శ్రీను, లింగమ్మ, వెంకన్న, మైసయ్య, అంజయ్య పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

నవతెలంగాణ-అర్వపల్లి

ఈ నెల 20వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగులు నివారణ కార్యక్రమంపై మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అధ్వర్యంలో డాక్టర్ హర్షవర్ధన్ అరోగ్య సిబ్బందికి, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 ఏండ్లలోపు పిల్లల్లో ఎక్కువగా పరానజీవి ద్వారా సంక్రమించే నులి పురుగులు, కోంకి పురుగులు, ఎలికపాముల ద్వారా వ్యాధి సంక్రమిస్తుందన్నారు.ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో,అంగన్వాడీ కేంద్రంలో ఈ మాత్రలు పంపిణీ చేస్తామన్నారు.వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హర్షద్, సీహెచ్ఓ చరణ్, బాలునాయక్, సూపర్‌వైజర్ వెంకటరావమ్మ, పల్లెదవాఖాన డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

నవతెలంగాణ-సూర్యాపేట

అనాథ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తున్నానని హెడ్‌కానిస్టేబుల్ పాలవెల్లి రమేశ్‌కుమార్ అన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, అనాధాశ్రమాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తన సొంత ఖర్చులతో నోట్‌బుక్స్, పెన్నులు, స్కూల్‌బ్యాగ్స్, షూలు, డిక్షనరీలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, అనాథ ఆశ్రమాల నిర్వాహకులు శ్రీనివాస్,రమేష్, మదనాచారి, వనజ, ఎస్సై జహంగీర్, సిబ్బంది శ్రీకాంత్, ఆరిఫ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ విద్యుత్ వాడకంపై విద్యుత్ బృందాల తనిఖీలు


నవతెలంగాణ-అర్వపల్లి

అక్రమ విద్యుత్ వాడకంపై మండలంలో 16 విద్యుత్ టీమ్ లు అన్ని గ్రామాలలో తనిఖీ నిర్వహించాయి. 492 సర్వీస్‌లను చెక్ చేశాయి.ఈ సందర్భంగా అక్రమ విద్యుత్ వాడకంపై 72 కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో తప్పకుండా ప్రతి ఒక్కరూ అక్రమఅద్దెతో వాడ కుండా విద్యుత్ మీటర్లను అమర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం ఏడీఈ అరుణ్‌కాంత్, ఏఈ శ్రీకాంత్,సబ్ఇంజనీర్ గిరిబాబు, ఏడీఈలు రాములునాయక్,శ్రీనివాసరావు ఏఈలు రవి, తేజస్వి, రమాదేవి పాల్గొన్నారు.

ఆరాధ్య ఫౌండేషన్ ఏ పార్టీకి కొమ్ముగాయదు

నవతెలంగాణ-మద్దిరాల

ఆరాధ్య ఫౌండేషన్ ఏ పార్టీ కి కొమ్ముగాయడంకానీ, వత్తాసు పలకడం కానీ చేయదని ఆ ఫౌండేషన్ మండల అధ్యక్షుడు తన్నీరు మహేష్ అన్నారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ వాణి శ్రీకాంత్‌రాజ్ పేద బడుగు, బలహీన వర్గాలకు సేవ చేయడం కోసం పని చేస్తుందన్నారు. వాణిశ్రీకాంత్‌రాజు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ఇలాంటి ఉద్యమ కారులను రాజకీయ పార్టీలు కానీ, వ్యక్తులు కానీ తుంగతుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న మండలాల ఆరాధ్య ఫౌండేషన్ మండల కమిటీ ప్రమేయం లేకుండా చైర్మెన్ ఫొటోగానీ, ఆరాధ్య ఫౌండేషన్ లోగో కానీ ఎలాంటి బ్యానర్స్‌లో వేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.



సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న డీటీఎఫ్

ఆత్మకూర్ఎస్ :ఉపాధ్యాయులెదుర్కుంటున్న సమస్యల పరిష్కారం కోసం డీటీఎఫ్ నిజాయతీగా ఉద్యమిస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.లింగయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని దాచారం, సూర్యతండా, తుమ్మలపెన్‌పహాడ్, బొప్పారం,శెట్టిగూడెం, ఏపూరు, నశీంపేట పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.అంతయ్యఎం.వెంకన్న, కె.యోగానంద్, పి.కోటయ్య, బి.వెంకటేశ్వర్లు, వి.నాగార్జున పాల్గొన్నారు.

నవతెలంగాణ

జీపీ కార్మికులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సామాజిక సేవకుడు, బీఆర్ఎస్ నాయకులు పగడాల సైదులు శుక్రవారం 120 మందికి మధ్యాహ్న బోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీని శుభ్రంగా ఉంచుతూ సేవ చేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. వారికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మధ్యాహ్న బోజనం ఏర్పాటు చేసినందుకుగాను కార్మికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యావాలంటీర్ నియామకం

నవతెలంగాణ-చండూర్

చండూర్ మండలం ఇడికూడ గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో 3.5 లక్షల వ్యయంతో పాఠశాలలో మరమ్మత్తులు చేపట్టి భవనానికి రంగులు, బొమ్మలు, బోర్ మోటార్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞలతో కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్ కస్తూరి శ్రీచరణ్‌ని పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్థులు ఫౌండేషన్ ద్వారా పాఠశాలలో వాలంటీర్ ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే సానుకూలంగా స్పందించి నేడు బీఈడీ విద్యార్హత కలిగిన ఇరిగి సంధ్యని పాఠశాలలో వాలంటీర్‌గా పాఠశాల సిబ్బంది నియమించారు. వాలంటీర్ జీతంను పూర్తిగా ఫౌండేషన్ చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పిన్నంటి నరేందర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు నరేష్, పంతంగి గిరిగౌడ్, పేసర్ల హరీష్, సీత రాజీవ్, కిరణ్, సైదులు, ముత్తయ్య, కడారి రాములు తదితరులు పాల్గొన్నారు.

'గ్రామ అభివృద్ధి పనులను అడ్డుకోవద్దు'

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



గ్రామంలో చేపట్టేటటువంటి గ్రామ అభివృద్ధి పనులను ప్రజలు అడ్డుకోవద్దని ట్రైనింగ్ ఐపీఎస్ అధికారిని శేషాద్రినిరెడ్డి, ఎస్సై వీరబాబులు అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గౌరికుంట తండా గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులు 5 లక్షల రూపాయలు, జెడ్పీటీసీ నిధులు ఐదు లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయేటటువంటి మురికి కాలువ నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ రమావత్ రాజేశ్వరి దీప్లా నాయక్‌లు నిర్మాణ పనులు చేపడుతుండగా గ్రామానికి చెందిన కొందరు పనులను అడ్డుకోవడంతో సర్పంచ్ సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే అధికారులు సంఘటన స్థలానికి వచ్చి ప్రజలకు నచ్చజెప్పి మురికి కాలువ పనులు జరిగేలా సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం చేపట్టేటటువంటి పనులకు ప్రజలు ఎవరు కూడా ఆటంకం కలిగించొద్దని అన్నారు. వీరి వెంట పి ఆర్ ఏ ఈ ధర్మేందర్, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, సర్వేర్ స్వప్న, కార్యదర్శి గిరిజ, ఉపసర్పంచ్ రమావత్ మల్లేశ్వరి కృష్ణ, వార్డు సభ్యులు అనిత శివ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ భవన, ఇతర కార్మికులకు కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన మర్రిగూడ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మెగా హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని సర్పంచ్ నల్ల యాదయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 15000 వేల రూపాయలు విలువ గల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయబడతాయని ఈ అవకాశాన్ని భవన నిర్మాణ మరియు ఇతర కార్మికులు,సద్వినియోగం చేసుకోవాలని లేబర్ కార్డు ఉన్న వాళ్ళు దీనికి అర్హులని తెలిపారు.

ధర్నాలు చేయడం హాస్యాస్పదం

నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఉచిత కరెంటుపై రైతులకు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసాన్ని 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా కావటం లేదని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అమెరికాలో చేసిన మాటలను వక్రీకరించి ప్రతిపక్షాల మీద ధర్నాలు హాస్యాస్పదమని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ గుర్తు మీద గెలిచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టం మీద వచ్చిన ఎమ్మెల్యే పదవిని బీఆర్ఎస్ పార్టీకి అమ్ముకున్న చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షున్ని విమర్శిస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నదని చెప్పారు. 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా కావటం లేదని పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన సవాల్‌కు కేటీఆర్ సిద్ధమా కదా? అనీ చిరుమర్తి లింగయ్య చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ మొదలు పెట్టిందే కాంగ్రెస్ పార్టీ, ఒకే విడతలో రుణమాఫీ తదితర పథకాలను వివరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఎంపీటీసీలు కొంపెల్లి సైదులు, ఉంద్ర భాగ్యమ్మ లింగారెడ్డి, చింత దేవమ్మ, సర్పంచ్‌లు చంద్రశేఖర్, నూకల శంకర్, మల్లేష్ , జీడికల్లు, యాదగిరిరెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి గూడెం ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దంత వైద్య శిబిరం

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని చెరువుగట్టులో గల నకిరేకల్ ఎస్సీ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలుర పాఠశాలలో శుక్రవారం కామినేని వైద్య విద్య కళాశాల దంత వైద్యాధికారులతో దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ దంత వైద్య శిబిరంలో ఇన్‌చార్జి గోకుల్ కృష్ణ, వైద్యులు ఎండి.కరమత్ అలి, కే .మేఘన, కే.ఐశ్వర్య, కే.రేష్మ, కే.మేఘన ప్రియ, కే.చరిత, కే.దేశ్ పాండే, ఇందుమతి, పీఆర్వో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డిండిని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తా

• ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-డిండి



డిండి మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేస్తానాని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం డిండి మండలం సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భగీరథ పథకం ద్వార గ్రామాల్లో సురక్షిత త్రాగునీటిని అందిస్తున్నట్టు తెలిపారు. స్మశాన వాటికలను, డంపింగ్ యార్డులను, పల్లెప్రకృతి వనాలు పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నాయన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత పల్లెలన్నీ క్రమక్రమంగా ప్రగతి పథంలో పయనిస్తున్నాయని అన్నారు. స్థానిక సంస్థల బలోపేతానికి గ్రామాలలో అధికారులు తిరిగి సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలని అధికారులను కోరారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు, పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి సూచించారు. పనులలో అధికారులు అలసత్వం వహించరాదన్నారు. అధికారులు ప్రజల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజా ప్రతినిధులు తమ గ్రామాలకు అభివృద్ధి కోసం అడిగే పనులను తప్పకుండా చేయాలని తెలిపారు. మండలానికి సంబంధించి అన్ని విధాలుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, జడ్పీటీసీ మాధవరం దేవేందర్‌రావు, ఎంపీడీఓ గిరిబాబు, తహసీల్దార్, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని నామానాయక్ తండాకు చెందిన రామావత్ మహేష్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన 34 వేల రూపాయల చెక్కును మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, మండల అధికార ప్రథినిది పోగుల వెంకట్‌రెడ్డి, మాల్ మార్కెట్ డైరెక్టర్ నడింపల్లి యాదయ్య గౌడ్, నామానాయక్ తండ సర్పంచ్ రామావత్ సుగుణ శంకర్ నాయక్, ఉప సర్పంచ్ వడ్త్యా భాస్కర్, ఇంకా వడ్త్యా నరేష్, దేపావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 60 ఎమ్మెల్యే టికెట్లివ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు 60 ఎమ్మెల్యే టికెట్లివ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ డిక్లరేషన్ పేరిట సమావేశాలు ఏర్పాటు చేసుకొని బీసీలకు ఏ సంక్షేమ పథకం ఇద్దాం, గొర్రెలు, బర్రెలు ఇద్దామంటున్నాయని అయితే ఎవరూ జనాభా ప్రాతిపదికన సీట్లు ఇస్తామని మాట్లాడకపోవడం చాలా భాధాకరమన్నారు. బీసీల రాజకీయ వాటా సాధించేందుకు అసెంబ్లీలో బీసీల ఆత్మ గౌరవాన్ని చూపేందుకు ఈనెల 15వ తేదీన ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్‌లో బీసీల రాజకీయ ప్లీనరీని నిర్వహించినట్లు వెల్లడించారు. అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు, బహుజన రిటైర్డ్ న్యాయమూర్తులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయేన నాగేశ్వరరావుయాదవ్, జయమ్మజానపాటి రవి, ఊరిబండి శ్రీనివాస్ యాదవ్, కుమ్మరికుంట్ల సుధాకర్, పొలగాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన అవసరం

• అడిషనల్ ఎస్పీ ప్రసాదరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే బాధ్యతగా స్పందించి తోటి వ్యక్తుల ప్రాణాలను కాపాడి ప్రాణ దాతలు కావాలని, సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే.ప్రసాదరావు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని డ్రైవర్లుకు సీపీఆర్, రోడ్డు భద్రత నియమాలు,ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ శిక్షణా ద్వారా అవగాహన పెంచుకొని కనీసం 10 మందికి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి వాహన చోదకులు వాహనాలు నడిపే క్రమంలో రోడ్డు భద్రత పైన అవగాహన ఉండాలని, లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పని సరి కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ శ్రీను, టీటీఐ ఇంఛార్జి ఆర్ఐ సంతోష్, ఏఎస్ఐ జహంగీర్, హెడ్ కానిస్టేబుల్ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



గొర్ల కాపర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని మాంద్ర గ్రామా గొర్ల కాపరుల సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మల్లెబోయిన సత్తయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బింగి ఐలయ్య, కార్యదర్శిగా దొండ అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా రేముడాల వెంకన్న, తరాల నవీన్, మల్లెబోయిన అమృత, బట్టు యాదమ్మలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మల్లెబోయిన సత్తయ్య మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన . వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.



ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

టీఎస్ ఎమ్మార్పీఎస్ మిర్యాలగూడ మండల అధ్యక్షుడిగా ఇంద్రవల్లి శ్రీనివాస్ శుక్రవారం ఎన్నికయ్యారు. ఈ మేరకు మిర్యాలగూడ నియోజకవర్గం ఇన్‌చార్జి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామాంజి సైదులు ఆయనకు నియామక పత్రం అందజేశారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా నూకపంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పరంగి రంజిత్‌లతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను నూతనంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, కాశయ్య, సైదులు, లక్ష్మణ్, రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలందించినప్పుడే ప్రత్యేక గుర్తింపు

• డీఎస్పీ నరసింహారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పోలీసు వ్యవస్థలో ప్రజలతో మమేకమై సేవలందించినప్పుడు అధికారులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని నల్లగొండ డీఎస్పీ నరసింహారెడ్డి పేర్కొన్నారు. కోలను శివరాంరెడ్డి నార్కట్‌పల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహించి డీఎస్పీగా పదోన్నతి పై వెళుతున్న సందర్భంగా శుక్రవారం చిట్యాల పట్టణంలోని ఎమ్ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్లో చేసిన ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. సీఐగా కొలను శివరాంరెడ్డి విది నిర్వహణలో ప్రత్యేకంగా గుర్తింపు పొందారని ప్రజలతో పోలీసు సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తూ సేవలందించారని అభినందించారు. అభినందన సభలో ఘనంగా పూలమాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి, శాలిగౌరారం సిఐలు, మహేష్ గౌడ్, రాఘవరావు, నార్కట్ పల్లి, చిట్యాల ఎస్ఐలు సైదా బాబు రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ - ఆలేరురూరల్

కేసీఆర్ కరెంటును కార్పొరేట్ సంస్థలకు అమ్మడం ఎందుకు అని ప్రశ్నించడం నిజమని చెప్పిన రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండలంలోని మందనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు.. ఈ కార్యక్రమంలో కాడకంచి సిద్ధులు ,వెంకటేష్, యాదగిరి ,కృష్ణ ,శ్రీశైలం, శ్రీను, రవి ,చంద్రయ్య ,లక్ష్మి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌క్యాన్లు పంపిణీ

ఆలేరురూరల్ :మండలంలోని రాజానగరం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు శుక్రవారం గ్రామస్తులకు వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సురేష్ ,శ్రీను, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్రోళ్ల చిన్న నరసింహ ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి నరసింహ కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో బీఅర్ ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రె రమేష్, నకిరేకంటి అశోక్, కాశిరాం, శ్రీశైలం, నరసింహ, వెంకులు తదితరులు ఉన్నారు.

వనిత జన్మదిన వేడుకలు

భువనగిరి : భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళ అధ్యక్షురాలు డొనకొండ వనిత జన్మదిన వేడుకలను శుక్రవారం యువజన కాంగ్రెస్ నాయకులు హీరేకర్ నాగరాజు ఆధ్యర్యంలో నిర్వహించారు. అంజుమన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు రహీమ్ అడ్వకెట్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శరత్,రాహుల్, సాయి తేజ,ఆకాష్, పాల్గొన్నారు.

రూ.10 లక్షల ఆర్థికసాయం చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని పానగల్లు మిషన్ భగీరథ 35 ఎంఎల్డీ నీటి శుద్ధి కేంద్రంలో పని చేస్తున్న సింగం పుష్పలత మరణించడంతో అనాధలైన పిల్లలకు కంపెనీ ద్వారా చెరో 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేయాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంస్థను డిమాండ్ చేశారు. శుక్రవారం మృతి చెందిన కుటుంబాన్ని పమర్శించారు. మిషన్ భగీరథలో పనిచేస్తున్న పుష్పలత గురువారం రాత్రి నివాసములో ఆత్మహత్య చేసుకుంది. పుష్పలత భర్త మహేశ్ మిషన్ భగీరథలో ఆపరేటర్ గా పని చేస్తు ఇతను కూడా ఏడాది క్రితం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మహేశ్ స్థానంలో పుష్పలతకు ఉద్యోగం రావడంతో చాలీచాలని వేతనాలుతో ఆరోగ్యం సహకరించకపోవడంతో ఇద్దరు పిల్లల్ని సాకలేక ఆత్మహత్య చేసుకున్నట్టు వీరు సూసైడ్ నోట్ లో పేర్కొన్నారు.తల్లిదండ్రులు చనిపోవడంతో ఇద్దరు పిల్లలు అనాధలయ్యారని ఈ విషయం తెలిసి ఇంటికి వెళ్లి పిల్లలను, ఇతర కుటుంబసభ్యులను ఎంపీ ఓదార్చారు. తన తరఫున లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించారు.పుష్పలత పని చేస్తున్న జీవీపీఆర్ సంస్థ ప్రతినిధులను అక్కడకు పిలిపించి అనాధలైన పిల్లలకు తాను అండగా ఉంటానని సంస్థ తరఫున కూడా పిల్లలకు చెరో 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సంస్థ ఏర్పాటు చేసే సమయంలో భూమి అవసరమై మహేశ్ దగ్గరున్న మూడు ఎకరాల భూమిని తీసుకుని అతనికి ఉద్యోగం ఇచ్చారని అందువల్ల పిల్లలకు జీవీపీఆర్ సంస్థ ఆర్థిక సాయం చేయాలని సంస్థను డిమాండ్ చేశారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత

నాంపల్లి:పంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మెలో భాగంగా శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయం నుండి అంగడి బజార్, బస్టాండ్ నుండి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాంపల్లి మండల నాయకులు నాంపల్లి నరేష్, వెంకటయ్య, గణేష్, ఎల్లయ్య, నాగరాజు, బిక్కు, పాన్కమ్మ హరికృష్ణ బాల్కోటి, సైదమ్మ కాశమ్మ జానకమ్మ, ఊశయ్య, నరసింహ రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ డీఎస్పీగా గిరిబాబు

దేవరకొండ:దేవరకొండ డీఎస్పీగా జీ.గిరిబాబు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డీఎస్పీగా పనిచేసిన ఎం. నాగేశ్వరరావును బదిలీపై డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి డీఎస్పీగా పనిచేసిన గిరిబాబు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంపై తనకు కొంత అవగాహన ఉన్నట్లు తెలిపారు.శాంతిభద్రతల సంరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

వానకాలం పంటలను పరిశీలించిన ఏడీఏ

నాంపల్లి:వానాకాలంలో నమోదు చేసిన పంటల వెరిఫికేషన్‌లో భాగంగా శుక్రవారం నాంపల్లి మండలంలోని పెద్దాపురం గ్రామంలో మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు డీ.ఎల్లయ్య వరి, పత్తి, ఇతర పంటలను సర్వే నంబర్ల వారిగా పరిశీలించారు. యాసంగిలో రైతులు సాగు చేసే పంటవివరాలనువ్యవసాయ విస్తరణాధికారికి తెలియజేసి పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి అనూష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

• మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషలక్ష్మీనారాయణ

నవతెలంగాణ-కోదాడరూరల్



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు.శుక్రవారం పట్టణ పరిధిలోని శ్రీరంగపురం గ్రామంలో సమభావన సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం సమభవన సంఘాల ద్వారా లోన్స్ ఇప్పించి వారి కుటుంబపోషణలో కీలక పాత్ర వహించే విధంగా ప్రోత్సాహస్తుందని తెలిపారు. శ్రీనిధి ముద్రరుణాల ద్వారా ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పట్టణంలో ఉత్తమ సేవలందించి సేవాపత్రం పొందిన శ్రీరంగపురం ఎస్ఎల్ఎఫ్-1 , శ్రీ మణికంఠ ఎస్ఎఫ్‌జీ వారికి అభినందనలు తెలిపి సహకరించిన ఆర్‌పీలకు, అంగన్వాడీ టీచర్స్‌కు,ఆశావర్కర్స్‌కు, సమభావన సంఘం సభ్యులకు, మున్సిపల్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్, కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, సీవో వెంకన్న, వార్డు అధికారి వెంకటరమణ, చిత్తలూరి శివయ్య పాల్గొన్నారు.

24 గంటల విద్యుత్‌పై ప్రజలకు సమాధానం చెప్పాలి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

దేశంలో ఎక్కడా లేనివిధంగా 24 గంటల విద్యుత్ అమలు చేస్తున్నామని చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఏ ఒక్క రోజు అయినా 24గంటలు విద్యుత్ ఇచ్చిన పాపాన పోలేదని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యుత్ సమస్యపై విదేశాల్లో ఉన్న రేవంత్‌రెడ్డి అక్కడి వారితో చర్చించిన విషయంపై బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి రోడ్ల మీద ధర్నాలు చేయడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు.24గంటల ఉచిత విద్యుత్ అని చెప్పుకొని రూ.60వేల కోట్లు అప్పులు చేశారని ఆరోపించారు.సబ్‌స్టేషన్‌లలో లాక్ బుక్ బాగోతం బయపడిందన్నారు. విద్యుత్ మంత్రి జగదీశ్‌రెడ్డి చెప్పే మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. విద్యుత్ లాక్ బుక్‌లను బహిర్గతం చేసి 24గంటల విద్యుత్ పై ప్రజల కు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో చిలుముల గోపాల్‌రెడ్డి, నామా ప్రవీణ్, అరవింద్‌రెడ్డి, మల్సూర్, రమేశ్‌నాయుడు, స్వామినాయుడు, బైరుమహేష్, దేవేందర్, మల్లారెడ్డి, బిచ్చునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో రాజకీయ చైతన్యం

నవతెలంగాణ-భువనగిరి

ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకురావడానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీ రాజకీయ జాగృతి ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కె.రవితేజ తెలిపారు.శుక్రవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బహుజనరాజ్యం పార్టీ పూలే అంబేద్కర్ రాష్ట్ర అధ్యక్షులు రమావత్ లాలూ నాయక్ ,జన శంఖారావం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరసింహ యాదవ్ తో కలిసి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ బీసీ వర్గాలలో రాజకీయంగా చైతన్యం తీసుకురావడానికి సుమారు 15 పార్టీలతో ఐక్యవేదిక ఏర్పాటు చేసినట్టు తెలిపారు అందులో భాగంగా ఈ నెల 20న వరంగల్ హరితలో బీసీ రాజకీయ జాగృతి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టులో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

బంజారా భవన్ పునర్నిర్మాణానికి సహకరించాలి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

బంజారా భవన్‌ను పునర్ నిర్మించాలని ఎంపీపీ భగవాన్‌నాయక్ తెలిపారు. హీల్ కాలనీలో శుక్రవారం స్థానిక బంజారా నాయకులతో కలిసి బంజారా భవన్‌ను ఆయన సందర్శించారు. అనంతరం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సాగర్ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బంజారా భవన్ పునర్నిర్మాణానికి స్థానిక కౌన్సిలర్ మంగత నాయక్, ఏ.ఐ.బి.ఎస్ పట్టణ అధ్యక్షులు మోహన్ నాయక్ చొరవతీసుకొని రాజకీయ నాయకులు, మేధావులు,ఉద్యోగస్తులు, వ్యాపార వేత్తల నుండి విరాళాలు సేకరించి పునర్నిర్మాణాన్నీ చేపట్టాలని అన్నారు. చేయి,చేయి కలిపి బంజారా భవన్ పునర్నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐబీఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమౌళి నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ చందు నాయక్,ఎస్ టి యూత్ నాయకులు అర్జున్ నాయక్,దినేష్ నాయక్, దేశ నాయక్, శీను నాయక్, లాలూ నాయక్, స్వామినాయక్ పాల్గొన్నారు.

జెడ్పీటీసీకి వినతి

నవతెలంగాణ-కట్టంగూర్

సమస్యల పరిష్కారం కోసం పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జెడ్పీటీసీ తరాల బలరాములకు వినతి పత్రం అందజేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పొన్న అంజయ్య, నర్సింగ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యాదవ విద్యావంతుల ఐక్యవేదికజిల్లా అధ్యక్షులుగాఆనంద్ యాదవ్

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

యాదవ విద్యావంతుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులుగా మండలంలోని అనాతిపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక ఎస్వీ హోటల్ హాలులో యాదవ విద్యా వంతుల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్, గుండెబోయిన అయోధ్య యాదవ్ హాజరయ్యారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా తలబోయిన నిఖిల్ యాదవ్, పాక సింహాద్రి, ఉపాధ్యక్షులుగా తోటకూరి యాదయ్య యాదవ్, రాసాల లింగస్వామి యాదవ్, సహాయ కార్యదర్శులుగా మహేష్ యాదవ్, పర్వతం రంజిత్ యాదవ్, అధికారి ప్రతినిధిగా సింగన బోయిన మల్లేష్ యాదవ్, పాక సాయి కిరణ్ యాదవ్, గౌరవ అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, సింగన బోయిన సత్యనారాయణ యాదవ్ తోటకూరి కృష్ణ యాదవ్ లు ఎన్నికయ్యారు. నూతనంగా నియామకమైన వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. మేమెంతో మాకంత అనే నినాదంతో ఆగస్టు 13 న హైదరాబాదులోని సరుర్ నగర్ స్టేడియంలో జరగబోయే యాదవ యుద్ధబేరి సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు, ముందుగా సభ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు యాదవ విద్యావంతులు పాల్గొన్నారు.

కేసీగుప్తా పునర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

స్వాతంత్ర్య సమరయోధులు, వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రసేన్‌గుప్తా పునర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్యవైశ్య సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి బండారురాజా, ఆర్యవైశ్య సంఘం పూర్వ పట్టణఅధ్యక్షులు బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ తెలిపారు.శుక్రవారం స్థానిక రవిమహల్‌లో మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసి వారు ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఆవిష్కరించబడిన కేసీగుప్తా విగ్రహం రోడ్ల వెడల్పు మరమ్మతులలో భాగంగా తొలగించినందున మళ్లీ మంత్రి చేతులమీదుగా ఈనెల 16న ఆవిష్కరించనున్నట్టు తెలిపారు.ఆర్య వైశ్య సంఘంజిల్లా నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో సమాజ సేవకులు వనమా వెంకట్రామయ్య, గుండా వెంకటప్పయ్య సంస్మరణ సభ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంతరాములు, నాయకులు ఉప్పల ఆనంద్, మీలా వంశీ, రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మీకాంత్, గోపారపు రాజు, బోనగిరి విజయ్‌కుమార్, గుండా శ్రీదేవి, రాచకొండ శ్రీనివాస్,బొల్లం సురేష్, కలకోట లక్ష్మయ్య అనిత,బెలిదె శ్రీనివాస్, మిరియాల రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పరాయిపాలనను అంతమొందించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

నియోజకవర్గంలో పరాయిపాలనను అంతమొందించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపనిచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో శుక్రవారం మందుల సామెల్ ఆత్మీయ సమ్మేళన సమావేశం భారీ జనంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ జాతి బిడ్డలకు అవమానం జరుగుతుందన్నారు.దళిత బంధు పథకంలో అక్రమాలు జరిగాయని ప్రశ్నించినందుకు కొడుకుల్లారా అంటూ స్థానిక ఎమ్మెల్యే మాట్లాడడం ఎంతవరకు సమంజసమన్నారు.మంత్రి కేటీఆర్ మండుతున్న పుండుపై కారం చల్లినట్లుగా మూడవసారి 40000 మెజార్టీతో గెలిపించాలని పిలుపునివ్వడం ఎంతవరకు సరైనదన్నారు. మందుల సామేల్ మొదటి నుండి బీఆర్ఎస్‌ను వెన్నంటి నడిచిన వ్యక్తిగా తనకు తగిన గుర్తింపు లభించలేదన్నారు. ఇప్పటికైనా సరైన నిర్ణయం సామేలు తీసుకున్నారన్నారు. 60 శాతం ఉన్న మాదిగలకు నియోజకవర్గంలో అన్యాయం జరుగుతుందని మాదిగలందరూ ఏకం కావాలని పరాయి పాలన అంతమొందించాలని రానున్న ఎన్నికలలో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, పాశం యాదవరెడ్డి, చామకూరి శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఉరేసుకుని డ్యాన్స్ మాస్టర్ మృతి

కోదాడరూరల్:ఉరేసుకుని డ్యాన్స్ మాస్టర్ ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి కొమరబండ గ్రామం లో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. కోమరిబండ గ్రామానికి చెందిన దారా సురేష్ (30)డ్యాన్స్‌ను వృత్తిగా చేసుకుని జీవిస్తూ ఉండేవాడు.టీవీ డ్యాన్స్ షోలలో ప్రదర్శనలు చేశాడు.ఆర్థిక ఇబ్బందులు తాళలేక జీవితం మీద విరక్తి కలిగి శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందినట్లు సోదరుడు బొబ్బిలి రాజు ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై సాయి ప్రశాంత్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.